బసవేశ్వరుని 8వ. శతమానోత్సవ స్మరణార్థ రచన.

లోకారాధ్య

బసవేశ్వరుడు.

గ్రంథకర్త:

(కావ్యతీర్థ, సాహిత్యవేదాంతాచార్య యిత్యాది బిరుదాంకితులు.)

శ్రీశైల సూర్యసింహాసనాధీశ్వర ౧౦౦౮ శ్రీ జగద్గురువాగీశ
పండితారాధ్య శివాచార్య మహాస్వాములవారు.

అనువాదకులు:

భూషణ జి. సి. తిమ్మారెడ్డి.

ప్రకాశకులు:

జగద్గురు సేవాసమితి,
శ్రీశైల సంస్థాన మఠం,
గుంతకల్.



1968] [వెల రు. 1-00

పూర్వేతిహాసమును, ఆ మహామహుని వచనరాశిని పూర్ణముగా విమర్శించి చూచినచో ఆయన నిష్కళంక హృదయుడైనయొక మహోన్నత తత్వజ్ఞానియను నదియేగాక జీవాత్మ పరమాత్మ తత్వజ్ఞానముల పోరాటమే ఆ మహాత్ముని జీవనవుగురియనునది స్పష్టమగుచున్నది.

బసవేశ్వరుడు జాతిసూచకమైన యజ్ఞోపవీతమును తిరస్కరించి మోక్షకారణమైన లింగపూజావ్రత మొక్కదానిని తుదివరకు ఆచరణ యందుంచెను. గురుజంగమములను దాసోహభావముతోడ పూజించెను. సవర్ణులకును శివలింగధారణ, శివపూజాచరణకు, వీరశైవమందు మాత్రమే అవకాశమున్నదను విషయమును, బ్రాహ్మణులు మొదలుకొని హరిజనులవరకు అందరిని తాత్వికముగా ఉద్ధరించునట్టి మతమిది యొక్కటియని పూర్వాధారమువలన తెలిసుకొని ఆ విధముగానే ప్రవర్తించెను. బసవేశ్వరునియొక్క తత్వోద్దీపమునకు వారుజన్మించి నప్పుడే శివలింగాను గ్రహమునుజేసిన కప్పడిసంగము క్షేత్రమందలి మఠాధిపతులైన జాతవేది మునీశ్వరుడే కారణకర్తలని పురాణముల వలన స్పష్టమగుచున్నది.

యోగీశ్వరుడు, విద్యా సముద్రుడు, వీరశైవాచార్యుడునైన జాతవేది మునీశ్వరుడే బసవేశ్వరునిచరిత్రను ప్రకాశమానమగుటకు కారణభూతులని తెలిసినమీదట బసవేశ్వరుని సంబంధించిన పురాణములన్నిటిని కూలంకుశముగా పరిశోధనచేయవలసి వచ్చినది. ఈ పరిశోధనఫలితముగా కొందరు భావించిన తప్పుఅభిప్రాయములకు సరియైన ఉత్తరములు ఆ పురాణములయందే ద్యోతకమైనవి. (1) వీరశైవమతము బహుపురాతనమైనది. (2) బసవేశ్వరుడు మతోద్ధారకుడు

మాత్రమే. (3) బసవేశ్వరుడు తనకంటె పూర్వులైన రేవణసిద్ధ, ఘంటాకర్ణ, శ్రీపతిపండిత, అరియమయ్య మొదలగు మహాత్ములమహిమలను వర్ణించియుండుట. ఈ మొదలైన నిదర్శనములు స్పష్టమైనవి. 12వ శతాబ్దమందు శ్రీశైల పీఠాధీశ్వరులైన శ్రీ మల్లికార్జున పండితారాధ్యులు బసవేశ్వరుని ముక్తకంఠముతో పొగడియుండుటయు, దీనికంటె హెచ్చుగా పాల్కురికి సోమనాథకవి తెలుగు బసవపురాణమును శ్రీశైలక్షేత్రమందలి భక్తమాహేశ్వరుల సదభిప్రాయమును బడసి వ్రాసియుండుటను పరికించినచో బసవేశ్వరుడు మహోన్నతవ్యక్తియనుట స్పష్టమగుచున్నది.

ఈ సత్యాంశములను బయలుపరచి బసవేశ్వరుడు ఎవరికి విరోధికాడు. ఆ మహనీయుడు లోకారాధ్యుడను విషయమును ప్రజాలోకమునకు తెలియపరచవలెనను సదుద్దేశముతో "లోకారాధ్య బసవేశ్వరుడు" యను నీగ్రంథమును వ్రాయవలసివచ్చినది,

ఈ గ్రంథమునకు కావలసిన సాహిత్యాదారములకు ఆధారభూతములైన హరిహర, రాఘవాంక, సోమనాథ, శింగిరాజ, భీమకవి వీరికృతులకు మేము కృతజ్ఞులము.

బసవేశ్వరుని 8వ శతమానోత్సవ జ్ఞాపకార్థమై బసవేశ్వరుని సత్యచరిత్రను ప్రకటింపవలెననియెడు యిచ్ఛసఫలమైనందులకు మేము సంతోషించుచున్నాము.

ఈ గ్రంధమును అందరు విశాలమనస్కులైచదివి వీరశైవ మతాచారుల విషయమందును బసవాదిశరణుల విషయమందునను విరోధాభిప్రాయములను వీడిసదా సుమనస్కులై యుందురని మేము కోరుచున్నాము.

గ్రంథకర్త :

బసవేశ్వరుని 8వ. శతమానోత్సవ స్మరణార్థ రచన.

లోకారాధ్య బసవేశ్వరుడు

గ్రంథకర్త:

(కావ్యతీర్థ, సాహిత్యవేదాంతాచార్య యిత్యాది బిరుదాంకితులు.)

శ్రీశైల సూర్యసింహాసనాధీశ్వర ౧౦౦౮ శ్రీ జగద్గురువాగీశ పండితారాధ్య శివాచార్య మహాస్వాములవారు.

అనువాదకులు:

కవిభూషణ జి. సి. తిమ్మారెడ్డి.

ప్రకాశకులు:

శ్రీశైల జగద్గురు సేవాసమితి,
శ్రీశైల సంస్థాన మఠం,
గుంతకల్.



విషయసూచిక





విజ్ఞప్తి

భక్తిభాండారి బసవేశ్వరుని గూర్చి ప్రాచీనులైన కవులు కొందరు తెలుగు, కన్నడ, తమిళ, మరియు సంస్కృతాది భాషలయందు విఖ్యాతమైన కావ్యముల రచించియున్నారు. భక్తిభాండారియైన బసవేశ్వరుని పూర్వేతిహాసమును, వారి వచన రాసులను పూర్వ కవుల గ్రంధములననుసరించి పూర్ణముగ విమర్శించినచో బసవేశ్వరుడు నిష్కళంక హృదయుడు, తత్వజ్ఞానియనియు, జీవాత్మపరమాత్మ తత్వజ్ఞాన పోరాటమే వారి జీవనముయొక్క గురియనియు స్పష్టమగుచున్నది. బాల్యము నుండియు బసవేశ్వరునియందు నెలకొన్న శివభక్తి దినదినప్రవర్ధమానమైనది. చిన్నవయస్సునందే వారు పరమ వైరాగ్యులై ఇల్లు వదలిరి. యజ్ఞోపవీతమును విసర్జించిరి. సంగమేశ్వరునియందు భక్తి హెచ్చెను. "ఎల్లప్పుడు నా మనసునందు నాట్యము చేయుము కూడల సంగమ దేవా; నా కన్నులలో సంచరించుచుండుము కూడలసంగమదేవా!" యని ప్రార్థించుచుండెను. ఈ విధముగా బసవేశ్వరుడు శివమయుడైయ్యెనని కవులు వర్ణించియున్నారు.

బసవేశ్వరుడు సంగమేశ్వరుని యర్చించి సర్వము శివమయమని ఆత్మార్పణ గావించి అనన్య శరణుడై సదాశివుని ఆరాదించి ధన్యుడయ్యెను. సర్వమర్పించి చరితార్థుడయ్యెను. శివలింగపూజాధురంధరుడైన బసవేశ్వరుడు "శివపూజయందు జనించిన చంద్రునివలె, శివుపూజకై వెలసిన పురుషాకారుడై శోభించెను. గురుజంగములను దాసోహ భావనవలన పూజించెను. సర్వ వర్ణములవారికి లింగధారణ, శివపూజలకు వీరశైవమతమందు మాత్రమే అవకాశమున్నదనియు, బ్రాహ్మణుని మొదలు పంచమునివరకు అందరిని తాత్వికముగా ఉద్ధా

రముచేయు మతమిదొక్కటేయను విషయమును పూర్వాధారముల వలనను జన్మమందినప్పుడే శివలింగానుగ్రహము బడసిన కప్పడి సంగమేశ్వరక్షేత్ర మఠాధిపతులైన జాతవేది మునీశ్వరుల కరుణాకటాక్షము వలన బసవేశ్వరుడు తెలిసికొని ఆచరణ యందుంచెను.

యోగీశ్వరుడు, దయాసముద్రుడు, వీరశైవాచార్యుడు అయిన జాతవేది మునీశ్వరుడే బసవేశ్వరుని చరిత్ర ప్రకాశమందుటకు కారణకర్త యనునది తెలిసినపిమ్మట బసవేశ్వరుని గూర్చి వ్రాయబడి సర్వ గ్రంధములను కూలంకుషముగా పరిశోధింపవలసివచ్చినది. దీని ఫలితార్థము బహుజనులు భావించియుండిన తప్పు అభిప్రాయములకు సరియైన ఉత్తరములు ఆ పురాణములయందే దొరికినవి. ౧. వీరశైవ మతము బహు పురాతనమైనది ౨. బసవేశ్వరుడు వీర శైవమతోద్ధారకుడు మాత్రమే. ౩. బసవేశ్వరుడు తనకంటె పూర్వుడైన రేవణసిద్ధ, ఘంటాకర్ణ, శ్రీపతి పండిత అరియమయ్య వీరి మహిమలను పొగడి యుండుట మొదలైన విషయములు స్పష్టమైనవి. పంద్రెండవ శతాబ్దమందు శ్రీశైల పీఠాధిపతులైన శ్రీ మల్లికార్జున పండితారాధ్యులు బసవేశ్వరుని ముక్త కంఠముతో పొగడియుండుటను, అంతకంటె హెచ్చుగా పాల్కురికి సోమనాథకవి తన తెలుగు బసవ పురాణమున శ్రీశైల క్షేత్రమందలి భక్త మాహేశ్వరుల అభిప్రాయమున బడసి వ్రాసియున్నదానిని చూచినచో బసవేశ్వరుడు మహోన్నత వ్యక్తి యనుటకు నిదర్శనముగా మహాయోగినియు శ్రీశైల మల్లికార్జున భక్తురాలు అయిన అక్కమహాదేవి యొక్క దివ్యవచనము నిక్రింద పొందుపరచుచున్నాము.

శివశివా! ఆది. అనాదియను రెండున్నూ లేనట్టి నిరామయుడై యున్న నీ తత్వాన్నెవరయ్యా తెలిసికొన్నారు. వేదాలకతీతుడవు,

శాస్త్రాలకభేద్యుడవు, పురాణాల కగమ్యుడవు, ఆగమములకగోచరుడవు, తర్కాని కగమ్యుడవు, వాఙ్మానసముకతీతుడవైన యోపరమేశ్వరా! కొందరు నిన్ను కళయందురు కొందరు సకలమందురు, కొందరు నిష్క ళుడందురు. కొందరు స్థూలమందురు, కొందరు సూక్ష్మమందురు. ఈ విధమైన భేదభావనలతో దేవదాన మానవులంతా నిన్ను తెలిసికోలేక భవబంధములందు చిక్కుకొన్నారు. ఈ పరిస్థితిలో వీరు భవబంధి తులు కాగూడదని మా బసవేశ్వరుడు జగదోద్ధారణకుగాను భూలోకానికి వచ్చి, వీరశైవ మార్గాన్ని చేరుకోవడానికి యాభై రెండు విధముల సూచనలజేసి ఆ మార్గముల తానాచరణ యందుంచి చూపించి ప్రకా శించిన మా బసవణ్ణకు అహోరాత్రులయందు వారి చరణయుగంబుల కెరగి నమోనమోయని నమస్కరిస్తాను. చన్నమల్లికార్జునయని ప్రస్తు తించుటజూడ బసవేశ్వరుడు మహాత్ముడనుట కెట్టి సందేహమునులేదు.

ఇట్టి సత్యాంగములు వెలికివచ్చి బసవేశ్వరుడు మహాపురు షుడనియు, ఎవరి విరోధికాడనియు, ఆయన లోకారాధ్యుడనియు జను లకు తెలియజేయవలెనను సదుద్దేశముతో "మహాభక్త బసవేశ్వరుడు" యను నీగ్రంథమును ప్రకాశపరచుట కావశ్యకమైనది.

ఈ గ్రంథరచనకు కావలసిన సాహిత్యాధారముల సేకరణ కాధారభూతులై కవిశేఖరులు, హరిహర, రాఘవాంక, పాల్కురికి సోమనాథ సింగిరాజ భీమకవి, వీరి కృతులకు మేము సదా ఋణస్తుల మైయున్నాము.

బసవేశ్వరుని ఎనిమిదవ శతమానోత్సవముయొక్క జ్ఞాపకా ర్థమై బసవేశ్వరుని సత్సచరిత్రను ప్రకటింపవలెనను ఇచ్ఛయు మా ప్రా ర్థనమేరకు కన్నడభాషయందు "లోకారాధ్య బసవణ్ణ" యను నీ పవిత్ర

గ్రంథమున రచించి దయ పాలించిన శ్రీగిరి సూర్యసింహాసనాధీశ్వర, ౧౦౦౦ల శ్రీశైల జగద్గురు వాగీశ పండితారాధ్య శివాచార్య మహా స్వాములవారికి మా శిరసాష్టాంగ నమస్కారము లర్పించుచున్నాము. శ్రీ జగద్గురువుల ఆజ్ఞను శిరసావహించి యీ గ్రంథమును ఆంధ్రభాషాను వాదముగా వించి మాకొసంగిన కవిభూషణ బిరుదాంకితులగు శ్రీ జి. సి. తిమ్మారెడ్డి గారికి మా యభివందనము లర్పించుచున్నాము.

ఆంధ్ర కర్ణాటక బాషలయందున్న యీ గ్రంధములను అందరు విశాలమైన మనస్సుతో భక్తియుక్తులై చదివి వీరశైవ మతాచార్యుల విషయమందును, బసవేశ్వరాదిశరణుల విషయమందును ఇదివరకున్న విరోధాభిప్రాయములను వీడి సదభిప్రాయులై ఏకాభిప్రాయులై వీరశైవ మతోద్ధరణకు చేయూతనిచ్చి శ్రీశైల భ్రమరాంబామల్లికార్జుని కృపకు పాత్రులై నిరంతరము సుఖజీవనులై వెల్గొందుదురుగాకయని కోరుచున్నాము,

—ప్రకాశకులు

నా నుడి

కావ్యతీర్థ, సాహిత్యాచార్య, వేదాంతచార్య, ఇత్యాది బిరుదాంకితులు, సకలశాస్త్ర పారంగతులు, వరకవి, లేఖకులు, లిపిశాస్త్ర కోవిదులు, వ్యాఖ్యాన కంఠీరవులు అయిన శ్రీ మద్గిరిరాజసూర్యసింహాసనాధీశ్వర ౧౦౦౮ శ్రీ జగద్గురు వాగీశ పండితారాధ్య శి వా చా ర్య మహాస్వాములవారు బసవేశ్వరులవారి అష్టశతమానోత్సవ జ్ఞాపకార్థమై రచించిన "లోకారాధ్య బసవణ్ణ" యను సంశోధక గ్రంధమును శ్రీసన్నిధివారివలన ఆజ్ఞాపితుడనై కర్నాటక భాషయందున్న "లో కా రా ధ్య బసవణ్ణ" గ్రంధమును ఆంధ్రములోనికనువాదమును గావించుటకు శ్రీ జగద్గురువుల కృపాప్రోత్సాహములే యీ గ్రంధానువాదమునకారణమగుట నా పూర్వార్జిత పుణ్యఫలమని భావించుచున్నాను.

గ్రంధకర్త లైన శ్రీశైల జగద్గురు మహాస్వాములవారి ఘనత, కర్తవ్యశక్తి సాహిత్య పటిష్టతలగూర్చి వ్రాసెడు యోగ్యత నాయందు లేదు. అయినను శ్రీ సన్నిధివారియందు నేను త్రికరణ శుద్ధిగా యుంచియున్న భక్తియె శ్రీవారి విషయమును గూర్చి స్వల్పముగ వ్రాయుటకు ధ్యమింతిని.

శ్రీశైల జగద్గురువులకు బాల్యమునుండియు గ్ర ం ద ర చ న యందు ఆసక్తి హెచ్చు. ఏ గ్రంధమునుగాని రచింపబూనినచోయందు నిజమైన సత్యాంశమే యుండును. కల్పించివ్రాయుటకు వారిమనస్సొప్పదు. శ్రీవారు రచించిన గ్రంధములలో "వీరశైవ మతము" యను గ్రంధమునగాని కర్ణాటక రాష్ట్రగీత" యను కావ్యమందుగాని ఇంకను

వారు రచించిన రచనలలోగాని యీ మాటకు నిదర్శనము లెన్నియేని చూపవచ్చును. గ్రంధముల ప్రామాణికత విషయములో శ్రీ వారి దృష్టి తుదివరకు అచంచలమై సత్యప్రమాణముల నిరూపించుటకే ప్రయత్నింతురు. ప్రమాణబద్ధమై సత్యాంశముల నిరూపించెడు గ్రంధములనే వారు యొప్పికొందురు. భాషా సరణి, లిపి వైవిధ్యము ఐతిహాసికములలోని ఆంతర్యముల వివేచనాంతరమె సాహిత్యముపై తమ దృష్టిని మరల్చుటయె శ్రీవారి పద్ధతి. బెంగళూరు నందలి ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతున్న "శ్రీ మల్లికార్జున సుప్రభాతము" నందు సంగీత సాహిత్యములకుతోడు అందు సాహిత్యమునుగూడ పొందుపరచియున్నారని దానిని జదివెడు పాఠకులెవరికైనను వ్యక్తముకాగలదు. ఆ సుప్రభాతము అంధ్రమునందుగూడ యుండిన ఆంధ్ర వీరశైవుల కనుకూలముగానుండునను అభిప్రాయముతో నన్నాజ్ఞాపింప నేను దానిని శ్రీవారి యాదేశానుసారముగా వారి మూలము ననుసరించి యందలి భావముచెడకుండ క్రింది రెండు పదములు మాత్రము "మేలుకో భ్రమరేశ, మేలుకో శ్రీశైల మల్లేశ్వరా నీకు మహాసుప్రభాతం" యను విధమున రచయించితిని. వారు దానిని శిలకించి తమ హర్షమును ప్రకటించి నన్నాశీర్వదించిరి. ఇది నా పూర్వపుణ్య విశేషము.

శ్రీవారు వారణాసియందు తమ విద్యార్థి దశలో నున్నప్పుడు ఆ సమయమున దేశము నంతయు ముమ్మరముగా సాగుచుండ కాశీ క్షేత్రమునందు సుప్రసిద్ధ న్యాయవాదులగు భగవాన్‌దాసుగారి అధ్యక్షమున వారి కుమారులైన శ్రీ ప్రకాశ్‌గారితో కలిసి సత్యాగ్రహోద్యమమునందు పాల్గొని అప్పటి బ్రిటీషు పాలకుల ఆగ్రహమునకు గురియై పాతాళ గృహము (అండర్ గ్రౌండ్సులో) నుండి జాతీయ ప్రచారమును కరపత్రముల ద్వారా తమ యుద్యమము సాగించుచు గాంధి మదనమో

హనమాలవ్యా మున్నగు జాతీయ నాయకుల ప్రశంసలను పొందియుం డిరి. అప్పుడపుడె జాతీయోద్యమములో అడుగిడుచున్న జహ్వారులాలును గూర్చి వ్రాయుచు జహ్వారుడు తప్పక దేశాధినేత కాగలడని తమ జాతీయగీత రచనలలో యెకచోట పొందుపరచి తమ జ్యోతిష్య విశారదత్వ మును కనబరచియుండిరి. శ్రీవారు జాతీయోద్యమప్రచారముతోపాటు సాహిత్యప్రచారకార్యమునుగూడ నిర్వర్తించుచు గ్రంధసంశోధన. గ్రంధ రచన ఎంత వేగముగా సాగిపోవుచుండెనో అదే వేగముతో ఇప్పటివరకు సాగించియుండినచో శ్రీవారి వరదహస్తము సహస్ర సంఖ్యలో గ్రంధ రత్నములు మనకు లభించియుండెడివి. శ్రీశైల పీఠాధిపతులై శిష్య కోటియొక్క సర్వతో ముఖాభివృద్ధికొరకు శ్రమవహించవలసియున్నందు న గ్రంధరచనకవకాశము గలిగినదికాదు. అయినను తమ కనుకూలమగు సమయములో ఎట్లో లోకహితార్థమై యుపయుక్తములగు గ్రంధ రచనలను గావించుచునె యుందురు. ఇట్లు శ్రీ మహా స న్ని ధి వా రి అమృతహస్తము వలన అప్పుడప్పుడు శ్రేష్టకృతులు వెలువడుచుండుట మన భాగ్యమని భావించవలయును.

శ్రీ సన్నిధివారి విషయములో వ్రాయుటకు నాకు శక్తి చాలదని పైన చెప్పికొన్నట్లుగనే వారిచే రచింపబడిన కృతి విషయము నందుగూడ వ్రాయ ప్రయత్నించుట శక్తికిమించిన కార్యమైనను వారి కృపాదరముల నిరంతరము బడయుచున్న నేను వారి యాజ్ఞప్రకారము వ్రాయుట నా ముఖ్య కర్తవ్యమైయున్నది. బసవేశ్వరుని ఇంతవరకు భక్తిబాండారి, శరణ, జగజ్యోతి, ఇత్యాది విశేషణములతో సంబోధించి యున్నారు. "లోకారాధ్య బసవణ్ణ" యను శీర్షికతో శ్రీశైల పీఠాధి పతులు బసవేశ్వరుని చరిత్రకు దివ్యజ్యోతిని వెలిగించి బసవేశ్వరుని నిజరూపదర్శనమును చేయించియున్నారు. బసవేశ్వరుని జ న న ము

మొదలు కల్యాణపట్టణమందు జరిగిన క్రాంతివరకు ఆమూలాగ్రముగా బసవేశ్వరుని చరిత్రను పరిశోధించి విమర్శించి వివేచనము నిష్పాక్షిక సప్రమాణములతో గూడిన సత్యాంశములను బయలుపరచిన శ్రేయస్సు శ్రీవారికే చెందవలసియున్నది. ఈ గ్రంథముయొక్క ప్రకాశమువలన ఇదివరలో ప్రభలియున్నట్టి వీరశైవులలోయున్న భేదభావములు సమసి శివశరణులు, అట్లులే గురుపీఠముల విచారమునగూడా యున్నట్టి భిన్నాభిప్రాయములు తొలగి సమరస భావముదయించెడు అవకాశ మేర్పడినది. బసవేశ్వరునియందు గురుపీఠాభిమానము నిండి నిబడీకృతమైయున్నదని ఈ గ్రంధపఠనమువలన సర్వులు తెలిసికొనవలసియున్నది. బసవేశ్వరుని జీవితమందు ఘటించిన కొన్ని సంఘటనలను తప్పుగా తెలిసికొని సమాజమున కల్లోలమును రేపి వాటి సంఘటనలకు కంటకప్రాయమగుచున్న క్షుద్రశక్తులను పరిహరించి "లోకారాధ్య బసవేశ్వరుడు" అను ఈ గ్రంధము సమాజముయొక్క సుసంఘటనకు మార్గమేర్పరుచుకొనునని నేను నమ్ముచున్నాను. ఇంతటి మహా సత్కృతిని కర్ణాటకాంధ్రభాషలందు ప్రకాశపరచెడు అవకాశము కలిగినందులకు నాకు మహదానందమైనది. సమాజ సంఘటనలయందు నమ్మకమున్న ప్రతియొక్కరు ఈ గ్రంధమును సేకరించి పఠించి పరమేశ్వరుని యొక్కయు, బసవేశ్వరుని యొక్కయు కృపాశీర్వాదములకు పాత్రులై య్యెదరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

గుంతకల్. గురుచరణాశ్రితుడు

29-3-68 జి. సి. తిమ్మారెడ్డి.

ఇష్టదేవతా ప్రార్థన

☆

శా॥ శ్రీ జ్యోత్స్నావితలల్ వెలుంగ గిరిజా శీమంతినీ దేహ మం
దో జన్నిల్పి గణాధిరాజహితసం – దోహంబులల్ జూచి రే
రాజన్మౌళియు వారినెల్లయపుడు న్నిమ్మ్యార్థతల్ గాంచు నా
రాజన్మూర్తి శివుండు రక్తినిడియ శ్రాంతంబునన్బ్రోమెడున్.

మ॥ పొరపాటొక్కటిలేదు నావలన నెప్డున్ నిన్నే సేవింప నా
కరయుగ్మంబును చేర్చివేడుదునిదే – కన్గొమ్ము మున్ముందె మ
ద్గురుడెన్నో భవదీయ సత్కథలనాకుంజెప్పె నోపార్వతీ
వర! యింకైనను సందియంబువిడలేవా నన్ను రక్షింపవా!

గీ॥ మచ్చలేనట్టిచిత్తాన మహితభక్తి –బెంచినీపైనియొకచిన్ని బిల్వదళము
నిడినగల్గునటంచునే నెదనెఱింగి – వాంఛదెలిపితి శ్రీశైల వాసయీశా!

ఉ॥ ఓనిటలాక్ష మిన్నదరు హూంకృతులన్ యమకింకరుల్ గళ
స్థానమునందు బంధనవి తానముజుట్టి బిగించిలాగుచో
దీనుడ నొంటివాడగుట దిక్కెవరిప్పుడు నీవుదక్క నో
దీనశరణ్య! గాచివగ దీర్పుము శ్రీగిరి మల్లికార్జునా!

చ॥ ఎవరు చరాచరంబులకు నీ కులహర్తలుగర్తలున్నవి యం
భవుడ భవార్తిదూరుటకు భస్థితిహేతువు లెవ్వరా మహో
త్సవములొసంగి భక్తులను – సంతత సౌఖ్యములిచ్చి ప్రోతురా
భవుడు భవానియున్నకల భాగ్యము లెప్పుడు నా కొసంగుతన్.

కూడలసంగమేశ్వర స్తుతి

ఉ॥ విశ్వమునందు మానవుల విశ్రుతదేహివియైన నీవు లో
కేశ్వర! నీదు భక్తతతి కెంతయొ గూర్చెదునట్లు భవ్యమౌ
శాశ్వితదాయ కాంశనుత శంకరతేజము నావహింపగా
శాశ్వితమైన భక్తినిడి శాంతినిగూర్పుము సంగమేశ్వరా!

ఉ॥ శ్రీ శివయోగభక్తియువ శీకృత కారణరూపమూన స
త్యాశయపూజ్యమానసిక ధర్మపరాంకిత సత్యరక్షణా
వేశబలప్రయుక్త మతి విహ్వలభక్తిని గూర్పసర్వజీ
వేశయధీశ! నిన్నెపుడు వేడుదు కూడలసంగమేశ్వరా!

ఉ॥ కన్నులుగల్గి వస్తుతతి గానగలేను నిసీధివేళ నే
మన్న మనుష్యమాత్రుడ సుమా నినునేగతి బొల్చువాడ నీ
వున్న తెఱంగు నిక్కమిది నొయ్యన బ్రోవదయార్ద్రబుద్ధి నీ
కన్నకొమారుడంచునను గావుము కూడలసంగమేశ్వరా!

బసవేశ్వర స్తుతి

మ॥ భరతోర్వీతలమెల్ల నాస్తికులపా పావిర్భవాచార దు
ష్పరిణామోద్ధత ఘోరచారతరదో షాచారమౌఢ్యంబులున్
దురితాచారమునూల్కొనంగ భువినీ దోషంబులన్ మాన్ప వా
చరితార్థీ! బసవేశ్వరా! సతతముః సద్భక్తినింగొల్చెదన్.

నమోనమో బసవేశ్వర

నమోనమో బసవేశ్వర
నమోనమో నందీశ్వర

యవతారా! భవవిదూర
పూర్వనవ్యయుగ దరుణో
దయ రచనలగావించిన
కవివిగావే బసవేశ్వర!
నీదు వచనరచన మహో
దధియందలి రత్నరాశి
వోలె మిగుల విలువైనవి
వీరశైవ విభవంబును
విశ్వమందు శాశ్వితముగ
నిలువభువినిశ్రేయ మెలర
విశ్వజనత జీవనముల
యొకటిగాగ యొనరింపగ
నీదు హృదయమందు సతము
నెలకొని యున్నట్టిదీక్ష
దివ్య సంస్కృతీహృదయ
మిలనమైన నియమంబుల
నుగ్గడించి నీదుయంత
రాత్మయందు దివ్యమైన
వచనరచనజేసి మహా
సూక్తుల వివరించి నీవు
అమరత్వము గాంచినావు
నమోనమో నందీశ్వర
యవతారా! భవవిదూర
నమోనమో బసవేశ్వర.

గురుస్తుతి

మ॥ భరతోర్వీతలమెల్ల నాస్తికతపా పావిర్భవాచార దు
ష్పరిణామోద్ధత ఘోరచారతరదో షాచారమౌఢ్యంబులున్
దురితాచారమునూల్కొనంగ భువినీ దోషంబులన్ మాన్పె నా
చరితార్థుండగు బసవునెప్డుగొల్తుగ జన్మంబు ధన్యంబగున్.

కం॥ వెనజదువగ దమతమమా నసములలో భక్తినిగుడ నంచితముగ నీ
బసవేశ్వరు సందేశము దెసదెసలన్ వ్యాప్తిజెంద దీనిదెలుగునన్.

కం॥ లోకారాధ్యుడు బసవని లోకోత్తరకథనువ్రాసి క్లుప్తముగాగన్
నా కిమ్మంచును ప్రేమను నాకాజ్ఞనునిడిన గురుని నానతిదీర్చగ.

కం॥ పరిపరి విధముల బసవని చరితంబును వ్రాయునట్టి చతురత గలిగెన్
పరమదయాకర గురువర వరకవి వాగీశనీదు వరకరుణార్థిగ.

కం॥ లోకారాధ్యుని బసవని సంకీర్తనజేసివ్రాయ సాధ్యమె నాపై
మీకున్నకరుణ ధైర్యము చేకూర్చెనునిటులవ్రాయ శ్రీ గురువర్యా!

బసవేశ్వరుని జననమునకు పూర్వము

వీరశైవమతము బహుపురాతనమైనది. శివాగమములు వచించిన ప్రకారము భూమండలమున మానవులకు ప్రారంభమందు శివలింగధారణచేసి వీరశైవమతమును స్థాపనగావించినవారు శ్రీజగద్గురు రేణుక, దారుక, ఘంటాకర్ణ, ధేనుకర్ణ, విశ్వకర్ణులను పంచాచార్యులు. ఈ పంచాచార్యులు కైలాసములో శివసాన్నిధ్యములో ప్రమధవర్గమందు మొదటివారు. ఈ విషయము శివాగమములందు చెప్పబడియుండుట యేగాక సిద్ధాంత శిఖామణియందును, భీమకవి రచించిన కన్నడ బసవ పురాణము మొదలైన గ్రంధములందును వ్రాయబడియున్నది.

ఈ పంచాచార్యులు ఆయాకాలమందు భూలోకమున రేవణసిద్ధ, మరుళసిద్ధ, ఏకోరామ, పండితారాధ్య, విశ్వారాధ్యులను వేర్వేరు నామములతో అవతరించిరి. వారి అవతారోద్దేశము ధర్మస్థాపన మరియు ధర్మోద్ధారము. శ్రీరేణుకాచార్యులను భూలోకమునకు పంపెడు సమయమున కైలాసపతి శంకరుడు "మదద్వైత పరంశాస్త్రం వేద వేదాంత సమ్మతం, స్థాపయిష్యసి భూలోకే, సర్వేషాం హిత కారకం (౬౯ పరి ౩ సి. శి.) మ. భూలోకమందు నీవు శివాద్వైత (వీరశైవ) సిద్ధాంతమును స్థాపించుమని ఆజ్ఞాపించినట్లు సిద్ధాంత శిఖామణియందు స్పష్టపరుపబడియున్నది.

వీరశైవ మతమునకు ప్రధాన చిహ్నము శివలింగధారణ, దేహముపైన ధరించక ఆ లింగమును దేవునికట్టపైననో లేదా పెట్టెయందుననో

యుంచి పూజించెడుపద్ధతి శైవజనాంగమునకు యీ వీరశైవమతము వలెనే ప్రాచీనమైనది. లింగపూజా విధానములో వివిధములైన క్రమము లతో వేర్వేరు పథములు ఏర్పడినవి. వాటినే శుద్ధశైవ, మిశ్రశైవ, మార్గశైవ, వీరశైవయని శివాగమములో చెప్పబడియున్నది. వీరశైవులు వినా పైనచెప్పబడియున్న ముప్వురు శివలింగధారులుకారు. లకులీశ, కాలాముఖ, పాశుపతశైవములు సహా పైకనుబరచిన మూడు శైవము లందే చేరియున్నవి. అయితే మహాపాశుపతము మాత్రము శివలింగ ధారిమతమైయున్నది, ఈ మహాపాశుపతము వీరశైవము భిన్నము కాదని శ్రీపతిపండితారాధ్యులు శ్రీకరభాష్యములో స్పష్టపరచియున్నారు. ఆచారము క్రమక్రమముగా హెచ్చుచు ఇతరశైవములుకూడ వీర శైవమతమునకు చేరినవి. ఇట్టిచేరిక బహుకాలమునుండి వచ్చుచున్నట్టి పద్ధతియైయున్నది. శ్రీజగద్గురు పంచాచార్యులు వీరశైవమతమునే గాక ఇతర శైవమతములనుసహా పోషించుచువచ్చిరి. ఈ క్రమము పంచ పీఠములందు ఇంతవరకు సాగివచ్చుచునే యున్నది. ఈ పంచపీఠములు అనుక్రమముగా రంభాపురి (బాళెహళ్ళి) ఉజ్జయిని, కేదార, శ్రీశైల, కాశీక్షేత్రములందు ౧. వీరసింహాసన, ౨. సద్ధర్మసింహాసన, ౩. వైరా గ్యసింహాసన, ౪. సూర్యసింహాసన, ౫. జ్ఞానసింహాసములను నామధేయ ములతో ఇంతవరకు కడువైభవముగా వెల్గొందుచున్నవి. కొందరు తలంచినట్లు అన్నిశైవముల సమావేశమె కాలక్రమమున వీరశైవముగా వెలసినదనునది పొరపాటు. ఈ భావన శివాగమమాభిప్రాయమునకు పూర్తిగవిరుద్ధము. యుగాంతరకాలము నుండియు వీరశైవమతము ఇప్పటివరకు అవిచ్ఛిన్నముగా సాగివచ్చుచున్నను ఇప్పటికికూడ శుద్ధ

శైవాదిమతములు స్వతంత్రముగనె వెలసియున్నవి.

ఐతిహాసికముగా శివలింగధారణయొక్క కాలమును వెదుకుచుపోయినచో రామాయణకాలమునకు గొంపోవుచున్నది. శ్రీ రామచంద్రునికి శివుడుబోధించిన శివగీతయందు శివలింగధారులను దూషించరాదని వచింపబడియున్నది. "లింగనోయశ్చవాద్వేష్టి తేనైవాత్రాధికారణః" ॥౫॥ (శివగీత-అ. ౧౫) అదేకాలమందలి "రేణుకాగస్త్యసంవాదమను గ్రంథము శివలింగధారణ సిద్ధాంతమునే బోధించియున్నది. అచ్చటినుండి మహాభారతకాలమువరకు కావలసినట్టి ఉదాహరణములు దృష్టాంతములు దొరుకుచున్నవి. శ్రీబసవేశ్వరుని జననమునకుపూర్వము భూలోకమునందు వీరశైవాగ్రణియైన దేవల మహామునీశాశ్రమముండెడిదని సింగిరాజపురాణమందు వ్రాయబడియు,న్నది. ఈ మునీశ్వరుడు భూదేవికి చెప్పిన వచనము లీరీతిని యున్నవి.

"కృతయుగమున ఆదిరుద్రునిలీల నందికేశ్వరుని రూపము, త్రేతాయుగమునందు దేవాంగము, ద్వాపరమందు ఘంటాకర్ణ, ఇప్పుడు వృషభావతారమైనది. ఆయనను నీవు దర్శించుము" అనియెడు వాక్యములవలన యీ వీరశైవాగ్రణి దేవలమునీశ్వరుడు బసవావతారమునకు పూర్వము వృషభావతార సమయమందుయుండెనని స్పష్టమగుచున్నది.

వ్యాసకృత కాశీఖండమందు శివలింగధారులైన మహాపాశుపతుల వర్ణనయున్నది. శ్రీ కృష్ణునికాలమందలి దుర్వాసమహర్షులు శివలింగధారియైన వీరమాహేశ్వరుడై యుండెనని నీలకంఠ విజయమను

గ్రంధమందు వ్రాయబడియున్నది. పాల్కురికి సోమనాథకవియు శ్రీమల్లికార్జున పండితారాధ్యచరిత్రయందు యీ దుర్వాసమహర్షి శ్రీకృష్ణునికి ప్రసాదస్థలమును బోధించి ఆతనికి తన ప్రసాదమును ఇచ్చి తట్టయందు ఏమాత్రము మిగలకుండా సేవించి మిగిలినద్రవమును అంగలేపన చేసికొనవలయునని ఆజ్ఞయిడి తాను ప్రసాదము సేవించుచు కూర్చొనియున్నప్పుడు శ్రీకృష్ణుడా ద్రవమును దేహమునకంతయు పూసి కొని తనపాదములకు ఆ ద్రవమును పూసికొనుటకు భయపడి విడిచి పెట్టెననియు దుర్వాసమహర్షి తనభోజనాంతరమా ప్రసాదమును సేవించిన విషయమంతటిని విచారించగా శ్రీకృషుడు తాను సేవించిన విధానమును నివేదించి గురుప్రసాదమని తెలిసి పాదములకు మాత్రము లేపనముచేయలేదని చెప్పినట్లును అప్పుడు దుర్వాసుడు అయ్యో! అన్యాయమైనదే నీ దేహమును వజ్రదేహముగా చేయసంకల్పించి యీ ప్రసాదమును ఇచ్చితిని. కాని ఇప్పుడు ద్రవమంతయు ఎండిపోయినదే చాల కష్టమైనది. తత్ప్రసాదము సోకని నీ పాదప్రదేశమున వేటగాని శరాఘాతమున నీకు ప్రాణాపాయము కలుగునని తరలిపోయెనని ఆ గ్రంధమందు వర్ణింపబడియున్నది. కృషుడావిధముగనే విగత జీవుడాయెనను విషయమందరికి తెలిసినదే. ఇట్లు శ్రీరామచంద్రుడు, శ్రీకృషుడు వీరికాలమందుగూడ వీరశైవులవ్యాప్తియు కానవచ్చుచున్నది. మహాభారతమందు శివలింగధారులు దానమును స్వీకరించుటకర్హులని ధర్మరాజు నిర్ణయము చేసియున్నాడు. శ్రీశైలఖండమున శివలింగధారులు, శ్రీశైల పీఠాధీశులు అయిన శ్రీజగద్గురు సదానందుల మహిమ వర్ణితమైయున్నది.

శ్రీజగద్గురు రేణుకాచార్యులు ఋగ్వేదమునందలి ఆధారముతో శివలింగ ధారణ మహత్యమును యీ క్రింది రీతిగ నిర్ణయించియున్నారు.

"ఋగిత్యాహ పవిత్రంతే వితతం బ్రహణాస్పతే"

తస్మాత్ పవిత్రం తల్లింగం। ధార్యాం శైవమనామయం

(॥౯౭॥ పరి. ౬ సిద్ధాంత శిఖామణి)

ఆదిశంకరాచార్యుల కాలమందు ప్రసిద్ధులైన శ్రీరంభాపురి పీఠాధిపతులైన శ్రీ రేవణసిద్ధులు మిశ్రశైవసిద్ధాంతము ప్రకారము శ్రీశంకరాచార్యులకు చంద్రమౌళీశ్వరలింగమును అనుగ్రహించిన విషయము శృంగేరి మఠమందున్న గురువంశకావ్యమువలన స్పష్టమగుచునే యున్నవి. ఇప్పటికాలపు ఐతిహాసికులు కొందరు శంకరాచార్యులు వేరొక్కరుండరనియు, రేవణసిద్ధులుకూడ వేరనియు ఆ రేవణసిద్ధుల నుండియే ఆ శంకరాచార్యులకు ఆ చంద్రమౌళీశ్వర లింగము ప్రసాదించబడినదని కల్పనచేసియున్నారు. అయితే శృంగేరిమఠమందలి గురువంశ కావ్యమందు సురేశ్వరాచార్యులకు గురువైన శంకరాచార్యులని స్పష్టముగానున్నది. ఆ శంకరాచార్యులే తనకు రేవణసిద్ధుడొసంగిన చంద్రమౌళీశ్వరలింగమును, రత్నగర్భగణపతిని భక్తితో పూజించుచు పుండవలెనని ఆజ్ఞనిడి సురేశ్వరాచార్యులచేతికి ఇచ్చి కాంచీపురమునకు దయచేసెనని స్పష్టముగా వ్రాసియున్నందున కొత్తకల్పనల కవకాశము లేదు. ఈ చంద్రమౌళీశ్వరలింగము కైలాసపతియైన శంకరునివలన అనుగ్రహింపబడినదని చెప్పెడివారు కొందరున్నారు, లింగపూజ చేయునది కైలాసపతి శంకరుని దర్శించుటకు ఆ కైలాసపతి శంకరునియందు ఐక్యమగుటకు అని శాస్త్రమందు విధింపబడినది. శంకరాచార్యులకు

కైలాసపతియైన సాక్షాత్ శంకరుడే ప్రత్యక్షమైన తరువాత పునః అతడు లింగమును ఇచ్చెడు ఆవశ్యకతయే గలిగియుండదు. అట్లు కైలాసపతి శంకరునివలన లింగమును బడసియున్నచో ఆలింగమందు ఆ శివుని విడచి వేరొక కైలాసపతియైన శంకరుని గాంచవలసివచ్చుచున్నది. మత ద్వేషముయొక్క భావనయందు ఈ కల్పన తాత్కాలిక రుచియగునే వినా శ్రీమఠమందున్న గురువంశకావ్యమును తారుమారు చేయుటకవకాశము లేదుగదా?


బసవేశ్వరుని జననమునకు పూర్వము సుప్రసిద్ధులు వీర శైవ భాష్యకారులు అయిన శ్రీపతి పండితారాధ్యులవారు వీరశైవ సిద్ధాంతమును ఉజ్వలపరచిన విచారము బసవపురాణమువలననే స్పష్టమగుచున్నది. వీరశైవానంద చంద్రిక కర్తలైన శ్రీ మరితోంటి దార్యుల నిర్ణయము ప్రకారము శ్రీశైలపీఠముయొక్క అధిపతులైన పైన వివరించిన శ్రీపతి పండితారాధ్యులు పట్టువస్త్రమందు అగ్నినుంచి శివుడే సర్వోత్తముడని జమ్మివృక్షమునకు కట్టి పరమతవాదులను జయించిన విషయమును, మహిమను బసవేశ్వరుడు బిజ్జలునిముందు స్పష్టపరచి యున్నాడు. (తెలుగు:- గద్య బసవపురాణము అశ్వాస ౭.
పుట ౨౬౬—౨౬౭)

అదియుగాక బసవేశ్వరుడు తనకంటె పురాతనమైన వీరశైవ మహాత్ముల చరిత్రలను బిజ్జలునికి చెప్పెడి సందర్భములో వీరశైవా చార్యులైన ఘంటాకర్ణ, మరియు అరియమయ్య వీరి మహిమను విశదపరచెను. (తెలుగు:- గద్య బసవపురాణము, అశ్వాస ౬.
పుట ౨౪౦—౨౪౧)

ఇట్లు బసవేశ్వరుని జననకాలమువరకు ఇతిహాసమును పరిశీలించినచో వీరశైవము అష్టావరణ, పంచాచార, షట్స్థలముల ప్రభావమునుపొంది వెల్గొందుచుండినదని స్పష్టమగుచున్నది. బసవేశ్వరుని జనన సమయమందుగూడ వీరశైవమతము బహుళ వ్యాప్తమైనదిగనే యుండినది. ఒకచోట శ్రీశైల ప్రాంతమందు శ్రీజగద్గురు మల్లికార్జున పండితారాధ్యులవారును, ఇంకొకచోట మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతములందు శ్రీసిద్ధరామేశ్వరుని జననమును గూర్చి నుడివిన వృద్ధులైన శ్రీజగద్గురు రేవణసిద్ధులును, మరియొకచోట శ్రీజగద్గురు మరుళసిద్ధులును, కప్పడి సంగమక్షేత్రమున కధిపతియైన జాతవేదమునియును, అథవా ఈశాన్య గురువులును వీరశైవమత ప్రచారకార్యమును సాగించుచునేయుండిరి. అప్పుడు జైనరాజులు రాజ్యము పాలించుచుండినందున వీరశైవప్రచారమునకు కొన్ని అడ్డంకులు ఆటంకములు కలగుచునే యుండినవి. జైన బౌద్ధ పండితులు, వైష్ణవ పండితులు ఆ కాలమందున్న వీర శైవ పండితులతో వితండవాదమునకు దిగుచునేయుండిరి. చిన్నచిన్న ఘర్షణలు జరుగుచునేయుండెను. ఇట్టి పరిస్థితులయందు వీరశైవులు వక్షస్థలముపైన లింగమును ధరించుటకు భయపడి గుప్తముగా వస్త్రమందున కట్టెడి పద్ధతి ప్రచారమునకు వచ్చినది. ఒకమూల యవనరాజులు దేశముపై దండెత్తి వచ్చుచుండిరి. ఈ విషమసమయమందు వీరశైవులను సమీకరించి వీర శైవమతసిద్ధాంతములను వెలయింపజేసెడి యొక వీరపురుషుడు సమాజమునకు కావలసిన పరిస్థితి ఏర్పడినది. వీరశైవులందే జనించినయొక మహాపురుషుడు యీ వీరశైవసిద్ధాంతము మి గు ల

శ్రేష్ఠమైనదని చెప్పినచో జనాంగము తనమతమును తానే పొగడుకొను చున్నాడని హేళనచేయుట స్వాభావికమె. అందువలన పరమత శ్రేష్ఠ కులమందు జనించి వీరశైవమతము శ్రేష్ఠమైనదని చెప్పెడి మహావ్యక్తి యొకడు ఈశ్వరాజ్ఞవలన ప్రపంచమందు పుట్టవలసిన యావశ్యకత ఏర్పడినది. అంతటి మహాపురుషుల ఉదయమునకు పూర్వము జగత్తు నందు ధర్మగ్లానియు, పరమతద్వేషము, నాస్తికత్వము కానంబడునని పూర్వేతిహాసములవలన తెలియవచ్చుచున్నది. అంతటి సమయము నందే మహాత్ములు అవతారమెత్తుచుందురు. అట్లు అవతారమందిన వారిలో యీ మహత్మ బసవేశ్వరుల వారొక్కరు. బసవేశ్వరుడు వీరశైవ మతోద్ధారమునకు గానె జన్మమెత్తెనని "శివతత్వ చింతామణి" యను గ్రంధమందు యీ క్రిందివిధముగా వివరింపబడినది.

"భువన పావనచరితా! నీకు భవముండునా? నీయందు వెల్గొందుచున్న అవిరళ శివాద్వైత విద్యానుభవ సంభవ షట్స్థలోద్ధార వీరశైవ మతమును భూలోకమునందు విస్తరింప జేసిరమ్మ"యని కైలాసనాథుడైన పరమేశ్వరుడు బసవేశ్వరుని సన్మానితునిజేసి భూలోక మునకు పంపెను.



బసవేశ్వరుల జననము మరియు లింగధారణ.

జగన్మాన్యులైన బసవేశ్వరులనుగూర్చి కవులనేకులు పురాణములను, చరిత్రకారులు చరిత్రలను వ్రాసియున్నారు. అయితే బసవేశ్వరులవారి సత్యచరిత్రను యీ విధముగనే యుండునని నిర్ధారణ చేయుట ఇంతవరకు అసాధ్యము.

మొదట బసవేశ్వరుని చరిత్రను సంగ్రహించి బసవపురాణమును వ్రాసినది పాల్కురికి సోమనాథకవి, హరిహర, మరియు శింగరాజ మహాకవులు వారి తరువాత సోమనాథుని తెలుగు బసవపురాణమును భీమకవి కర్నాటక భాషయందు రచించెను. బసవచరిత్రను వ్రాసినవారిలో హరిహరుడే మొదటివాడని నమ్ముటకు వీలులేదు. అతనే బసవరాజరగడలకు ఏదో పూర్వకావ్యము ఆధారమై యుండవచ్చును. లేకున్న బసవేశ్వరుని లింగధారణ విచారమును సంక్షిప్తముగా వ్రాయుటకు వీలులేదు.

చారిత్రికదృష్టివలన అన్ని పురాణములందును సింగిరాజపురాణము ప్రథమస్థానము బడసినది. పాల్కురికి సోమనాధకవియు తెలుగు బసవపురాణమందు శ్రీశైల పీఠాధిపతులుగా నుండిన శ్రీమల్లికార్జున పండితారాధ్యుల విచారమును ఎత్తుటయేగాక వారి పేరట "మల్లికార్జున పండితారాధ్యచరిత్ర" యను కావ్యమును ప్రత్యేకముగా రచించియున్నాడు. బసవేశ్వరుని ఆమంత్రణము మేరకు యీ మల్లి

కాష్టైన పండితారాధ్యులు కళ్యాణమునకు ప్రయాణముచేసి మార్గమధ్య మందు "పట్టణచెరువు"యను చెరువుకట్టపైన తమ పరివారసమేతముగా శివపూజకు కూర్చొన్న వేళకు కళ్యాణపట్టణమునుండి యొకరాజదూత బసవేశ్వరుడు శివైక్యమయ్యెనను వార్తను వినిపింపగా అప్పుడు దుఃఖి తుడైన శ్రీమల్లికార్జున పండితారాధ్యులు బసవా! శివైక్యమైతివా! యని శోక గీతమును పాడుటయు అడుతయు కన్నడ మాయెననియు సోమ నాథకవి యీ విషయమును బసవ పురాణమునందు శిలలుకరుగునట్లుగా చిత్రించియున్నాడు. క్రీ. శ. 17వ శతాబ్దమువరకు శ్రీశైలమందు బసవేశ్వరుని స్మారక ముండియుండవలయును. 17వ శతాబ్ధమునందు శ్రీశైల పీఠాధిపతులైయుండిన ప్రమథేశ్వర గురువులు బసవేశ్వరుని యందు అపారమైన గౌరవముంచియుండెనని పెనుగొండరాజైన కాచ క్షితిపాలుని తామ్రశాసనమందు వ్రాయబడియున్నది. అప్పుడు వారు శ్రీశైలమందు ప్రసిద్ధమైయుండిన శ్రీశైల సింహాసన. పంచమఠ, పంచ గృహములకు అధిపతిలగుటయేగాక "బసవేశ్వరుని గృహముయొక్క సింహాసనమునకు రక్షకుడైయుండెనని స్పష్టముచేయబడియున్నది.

బసవేశ్వరుడు శ్రీశైలమందు తన నివాసమునకుగాను యొక గృహమును ఏర్పరచుకొనియుండెననునది యేకావ్యమందును అగపడదు. అయితే యీ తామ్రశాసనమందు మాత్రమిట్లు లిఖింపబడి యుండుటవలన బసవేశ్వరుడు శ్రీశైలమందు అప్పుడప్పుడు కొంత కాలము వాసము చేయుచుండెననియు శ్రీశైల పీఠాచార్యుల ధార్మిక సంబంధముతో బసవేశ్వరునికి సంబంధముండెనని నమ్మవలసి యున్నది. పాల్కురికి సోమనాథుని అభిప్రాయము మేరకు యుగాంతరకాల

మందు శ్రీశైలమందు నివాసముండిన శిలాద మహర్షికి సుతుడైన ఆది నందీశ్వరుడే రెండవసారి కర్నాటమందలి ఇంగళేశ్వరబాగేవాడియందు మాదిరాజునకు బసవేశ్వర నామధేయమున పుత్రుడై జన్మించెననియు, శిలాద పుత్రుడైన నందీశ్వర, మరియు పర్వతుడను వీరిరువురు శివ లింగధారులై యుండిరని బసవపురాణమువలన స్పష్టమగుచున్నది. శిలాద పుత్రుడైన నందికేశ్వరుని ధర్మప్రచార క్షేత్రము శ్రీశైలమె ఐయుండిన దీనికాలజ్ఞానియైన బసవేశ్వరుడు తెలిసికొనియే యుండవచ్చును. దానికి గానే తాను పూర్వజన్మమందు శిలాదపుత్రుడు నందికేశ్వరుడై యుండె నని" బసవేశ్వరుడు తనవచనమందు స్పష్టపరచియున్నాడు.

బాగేవాడియందలి మండిగిమాదిరాజు సాంఖ్యాయన గోత్రు డైన స్మార్థ బ్రాహ్మణుడు. పుత్రసంతానార్థమై భార్యయైన మాదలాంబికతో గూడి నందివ్రతమును ఆచరించిన కారణమున నందీశ్వరుని కృపవలన బసవేశ్వరుడు జన్మించెను. శిశువునకు కప్పడి సంగమనాధుడు ఎవరికి తెలియకుండా శివలింగధారణము గావించి మాదలాంబకు మునివేష మున ప్రత్యక్షమై యీ శిశువునకు శివలింగార్పితముకాని యెట్టి పదార్ధము నుగాని తినిపించకూడదనియు, తాను కప్పడియ సంగమేశ్వర స్థానమందు వాసము చేయువాడననియు చెప్పి మాయమయ్యెను. ఇది పాల్కురికి సోమనాథుని అభిప్రాయము.

సింగిరాజ పురాణమునందు సింగిరాజకవియు యీ విచా రము మరికొంత స్పష్టము చేసియున్నాడు. బసవేశ్వరుడు పుట్టినపుడు రోదనచేయక, కన్నులు తెరవక, ఊపెరి విడవక, మౌనముగా యుండ డము చూచి బసవేశ్వరుని తండ్రి దిగులుపడి భక్తోద్ధారమునకై బా గే

వాడికి వచ్చియున్న సంగమ క్షేత్రాధిపతులైన జాతవేద మునివర్యులను సందర్శించెను. మాదిరాజు ప్రార్థనమేరకు ఆ మునివర్యుడు వారి గృహంబునకు జని శిశువునకు శివలింగమును అనుగ్రహించి శివ పంచాక్షర మంత్రమును బోధించి ఫాలమునకు భస్మమును ధరింపజేసిరి. వెంటనే బాలకుడైన బసవేశ్వరుడు కన్నులు విచ్చిచూచెను. అందరికి ఆనందమైనది. ఈ శిశువునకు లింగార్పితముకాని యే పదార్థమునుగాని ఇవ్వగూడదనియు, అన్యదైవములకు సమర్పించిన ప దా ర్థ ము ల ను యీతని శివలింగమునకు సమర్పించకూడదనియు కఠినాజ్ఞజేసి పోయెననియు, తల్లియైన మాదలాంబ అట్లులే నడచుకొనెననియు వివరించి యున్నారు. సింగిరాజకవియు యీ జాతవేదిమునివర్యులకు "కర్మ నిర్మూల నిజగురువును చూచి" యని వ్రాసియుండుటవలన యీ జాతవేద మునివర్యుడును పాల్కురికి సోమనాథుడుల్లేఖించిన కప్పడి సంగమేశ్వరుడునూ, హరిహరుడు చెప్పియున్నట్టి ఈశాన్యగురువు యొక వ్యక్తియేనని స్పష్టమగుచున్నది. జాతవేద మునివర్యు డనుగ్రహించిన ఆ లింగమే వారి ఆజ్ఞప్రకారము "ఆ ఇష్టలింగమె" బసవేశ్వరునికి ముందు మోక్షకారణమైనదని స్పష్టమగుచున్నది. (బసవ పురాణము సం. ౩. పద్యములు ౨౪ నుండి ౨౮)

(సిం. రా. పు. సం. ౫. పద్యములు ౫౪ నుండి ౬౧)

హరిహరకవి నుడివినప్రకారము బసవేశ్వరులకు బాల్యము నందే లింగధారిణయై యుండెననియు, కప్పడి సంగమ క్షేత్రాధిపతులైన జాతవేద పర్యాయ నామధరులైన ఈశాన్య గురువర్యులనువారుండిరనియు తెలియుచున్నది.

అయితే 8వ సంవత్సరమ్మునందు మాదిరాజు తనమత పద్ధతి ప్రకారము బసవేశ్వరునకు మరల ఉపనయన సంస్కారము జేయ ప్రయత్నించెను. బాల్యమునందే లింగధారణయై యుండినది తెలిసియు ఇట్లెందుకు ప్రయత్నము చేసిరను ప్రశ్నకు ఆస్కారమగుచున్నది. సింగిరాజపురాణమును బట్టిచూచినచో మాదిరాజు తన కొమరునకు బాల్యమందు శివదీక్షయైయుండినదను విషయమును గ్రహించి యుండడనునది స్పష్టమగుచున్నది. అందువలన అతడు మరల ఉపనయన సంస్కారమునకు ప్రయత్నించెననునది సహజము. అదియుగాక శిశువు జనించినప్పుడిచ్చిన లింగమువలన శివదీక్ష పూర్తి కానేరదు గనుక మరల అదే లింగమునకు సంస్కారముచేసి గురువు హస్త మస్తక సంయోగము వలన శివమంత్రమును బోధింపవలసియున్నది. జాతవేదమునివర్యుడు బసవేశ్వరుడు జననమందిన సమయమున లింగమును అనుగ్రహించి "ఈ లింగము ఇతనికి ముందు ఇష్టలింగమగుగాక "యని ప ఠ న మందుంచి పూజించుమని చెప్పియున్నందున 8 వత్సరములు వయస్సు వచ్చువరకు బసవేశ్వరుడు ఆ లింగమును దేహముపై ధరించియుండ లేదనునది స్పష్టమగుచున్నది. ఉపనయనము చేయు విషయము ఎత్తిన వెంటనే యీ లింగవిషయము జ్ఞాపకమునకు వచ్చెను. ఇది తనకుగానే ఇచ్చిన లింగమని బసవేశ్వరుడు నమ్మెను. అప్పుడే ఆయనకు తనలింగ సాంగత్యముయొక్క విషయము స్పష్టమైనది. అప్పుడు బసవేశ్వరుడు జన్నిదము మొదలగునవి బాల్యవేషము అని ఖండించి "శివాగమాచారముయొక్క పూర్వాచార్యులను (జాతవేదిమునులను) స్మరించి జన్నిదమును విసర్జింప ప్రయత్నించెను. మాదిరాజు "జన్నిదమును త్రెంచి

వేయకు కుమారా! అదియే తెగిపోయినప్పుడు పోవునని" వచించెను. అక్కడికి ముందు జరుపబడు సంస్కారము నిలుచును. ఇది సింగిరాజు కవియొక్క అభిప్రాయము. సోమనాథకవియు "జన్మించినప్పుడే శివ మంత్రోపదేశపూర్వకముగా నాకు శివలింగధారణమై యుండినపుడు యజ్ఞోపవీతధారణ అనావశ్యకము" [గద్యము తెలుగు బసవపురాణము ఆశ్వాస ౧. పుట ౨౨] యని బసవేశ్వరుడు తండ్రితో వచించినట్లు స్పష్టపరచియున్నాడు. హరిహర,సోమనాథ, సింగిరాజకవులు బసవేశ్వ రుని యజ్ఞోపవీత సంస్కార తిరస్కార ప్రసంగమును ఏకాభిప్రాయులై ఎత్తికొనియున్నందున బసవేశ్వరునకు బాల్యమందు లింగదీక్షయైయుండి నదను విషయమును మాదిరాజు గ్రహించియుండలేదని తెలియుచున్నది. అతడట్లు తెలిసికొనియుండినచో ఉపనయన ప్రసంగమును ఎత్తు దు కారణముండియుండదు. ఒట్టుకు బసవేశ్వరుడు ఉపనయన సంస్కార మును తిరస్కరించెను. ఇది ముమ్మాటికి నిజము.

బసవేశ్వరుడు ఉపనయనమును తిరస్కరించినపుడు నేను కులమునకు బ్రాహ్మణుడను కాను అని తన బ్రాహ్మణ్యమును వేరు విధ ముగ వెలిగించియున్నాడని బసవపురాణమువలన స్పష్టమగుచున్నది.

ఇంతైన తరువాత ఆయన మనస్సు లింగార్చనయందు లగ్నమైనది. ఇప్పుడు బసవేశ్వరుడు పూర్ణ వీరశైవుడయ్యెడు సు యో గము తనంతకుతానే ప్రాప్తమైనది. ఎల్లన.

బసవేశ్వరుడు బాగేవాడియందు బాలకులతోగూడి స్నాన మునకుపోయి అందరితోగూడి యాదులాడుచుండెను. నీటియందు బాల కులు ఆటలాడుకొనుచు యొకరిపైనొకరు పడుచుండిరి. ఈ సందర్భ

ములో కృష్ణుడను బాలకుడు నీటిలోమునిగి చనిపోయెను. తోటిబాలు రెల్లరు సౌమ్యస్వభావుడైన బసవేశ్వరునిపైన ఈ అపవాదమును వేసిరి.

ఇది నిజమని తలంచి ఊరియందున్న బ్రాహ్మణులందరు బసవేశ్వరుని చంపవలెనని వెనుకబడిరి. నిరపరాధియైన బసవేశ్వరుడు నిరపాయముగా పారిపోయి తనఇంట చేరికొనెను. జనులు అచ్చటికి గూడవచ్చిరి. ఎవరివలనగూడ యీ వాతావరణమును శాంతిపరుప అసాధ్యమయ్యెను. తుదకు బసవేశ్వరుడు పీఠముపై పూజకుగాను తన గురువిచ్చిన లింగమునుతీసి మూసికొని వాయువేగమున పరుగెత్తి కృష్ణానదీ తీరమునకు చేరికొనెను. దూరమున జనులు తనను తరుముకొని వచ్చుచుండుట చూచెను. అప్పుడు ఆయన గంగనుద్దేశించి నేను నిరపరాధినియైనచో గురుదర్శనమునకై దారి విడువుము గంగా! కప్పడి సంగమనాథా! వేగముగా దారివిడువుము అని చేతులు జోడించి బిగ్గరగా ప్రార్థించెను. ఆయన భక్తికిమెచ్చి గంగానది ఐచ్ఛికముగా దారి విడిచెను. బసవేశ్వరుడు పరుగెత్తిపోయి గురువులైన జాతవేది మునీశ్వరులకు నమస్కరించి కాపాడుమని వేడికొనెను.

గురువులైన జాతవేది మునివర్యుడు మొదట ఇతడెవరని ఆశ్చర్యచకితుడయ్యెను. బసవేశ్వరుడు తన పూర్వచరిత్ర నుడివిన పిమ్మట సంతోషముతో ఆలింగనము చేసికొని సంగమనాథ లింగముఖమున నిరపరాధియని పలికించి వెనుకబడి తరుముకొని వచ్చినవారినందరిని శాంతులనుజేసి పంపివేసిరి.

అటు తరువాత బసవేశ్వరుని గురువైన జాతవేది మునీశ్వరుడు తన శివపూజామందిరమందు కూర్చుండబెట్టుకొని తానను

గ్రహించిన మొదటిలింగమునకు ఆతని అంగమునకు సంస్కారమాచరించి శివదీక్షనిచ్చి పూర్వలింగధారణ, పూర్వక మంత్రోపదేశమును చేసిరి. అప్పుడు బసవేశ్వరుడు పూర్ణ వీరశైవుడయ్యెను. "జాతవేది మునుల లింగార్చనా మంటపమునకు విజయముచేసి" శివలింగ చింతనాపరుడై సద్గురు ప్రసాదము స్వీకరించి ప్రకాశించెను. [లింగరాజ పురాణమునందు స్పష్టమగుచున్నది.]

బసవేశ్వరుల ప్రభావమును తెలిసికొన్న తండ్రియు దైవేచ్ఛయని సమాధానమనస్కుడై తన పుత్రికయైన అక్కనాగమ్మ మరియు ఆమె పతియైన శివస్వామిని బసవేశ్వరుని ఉపచారమునకై అక్కడనే విడిచి బాగేవాడికి తరలిపోయెను.

బసవేశ్వరుడు చిన్నవయస్సునందే అక్కడి భక్తులవలనను జంగములవలనను ఆచారము, నీతి మున్నగువానిని నేర్చుకొనెను. అట్లనే ఆరుకొనునపుడు, చూచునపుడు, మాటలాడునపుడు శివలీలనే పేర్కొనుచు హసన్ముఖుడగుచుండెను. తోడి మిత్రులెల్లరు ఇట్టి గుణశీలములన్నియు నీకు ఎట్లలవడెనని ప్రశ్నించగా జాతవేదిమునులు ఉపదేశమిచ్చి, లింగమును అనుగ్రహించగా మంగళకరమైనట్టి ఆదికులమును తెలిసికొంటినియని చెప్పుచుండెను. [సిం. రా. పు. సం. ౫. పుట ౭౩. పద్యములు ౭౮-౭౯.]

బసవేశ్వరుడు "పూర్వాచార్యులు నాకు చార్యులనియు ఆదిగురువులు జాతవేది మునీశ్వరులనియు, నేను జాతవేదులవారి బాల్యోపదేశము నందినట్టి శిశువనియు, శిష్యుని పాపములకు కారణభూతులు కాదని అడుగడుగున జాతములను భక్తితోడ నిరంతరము పొగడుచు

వున్నందున బసవేశ్వరుని గురువులు జాతవేదముని యె అనుటలో ఎట్టి సందేహములేదు. బసవేశ్వరుడు శివలింగధారియైన తరువాత తన గురువులను మనసార స్తోత్రముచేసి యుండినది యీ క్రింది వచనముల వలన తెలియవచ్చుచున్నది.

"వేదవేదాంగములకు అసాధ్యమైన అనుపమాన లింగమును తెచ్చియిచ్చెనయ్యా సద్గురువు, నాయొక్క కరస్థళంబనకు నాదు బిందు కళలకభేద్యమైన అచలిత లింగమును తెచ్చి ఇచ్చెనయ్యా నా కరస్థళంబునకు. వాఙ్మనంబుల కగోచరమైన అఖండితలింగమునే తెచ్చి ఇచ్చెనయ్యా సద్గురువు నా కరస్థళంబునకు! ఇంక నేను బ్రతికెదను. నేను తలంచిన కోరిక ఇప్పుడు నెరవేరెను కూడల సంగమదేవా!

బసవేశ్వరుడు కప్పడి సంగమునకు వచ్చినపుడు అచ్చటి గురు నివాసస్థళమందు"భక్తశ్రేష్ఠులు, జంగమకుల ప్రధానులు సమావేశమైయుండిరి. [తెలుగు బసవపురాణం] యని వ్రాయబడినదానిని బట్టి అప్పుడు గూడా భక్తవర్గము, జంగమవర్గము ప్రసిద్ధమై యుండెనని తెలియుచున్నది. క్రీ. శ. ౧౨౬౧ సం॥నందలి అర్జునవాడయందలి శిలాశాసనమందు "బసవేశ్వరుడు జంగమ లింగైకభక్త"యై యుండెనని వివరింపబడినది. "ఇట్లు జంగమ మరియు భక్తులను గురు శిష్యవర్గములు, వీరశైవమతోత్పత్తి కాలమునుండి ఇప్పటివరకు ఆ చ ర ణ లో యున్నవని స్పష్టమగుచున్నది.

"జంగమ లింగైక భక్తులైన బసవేశ్వరుడు ఏడు తరముల యందుగూడా తాను భక్తుడనయ్యే జన్మించితినని" తన వచనములందు జెప్పుకొనియున్నారు. ఆయన జంగముడగుటకు ప్రయత్నించలేదు. అందువలన పూర్వపరంపరలను నాశముచేయుటకెవ్వరు ప్రయత్నించకూడదు. అట్లుచేయుట ధర్మద్రోహము.

బసవేశ్వరుని వివాహము, అధికార స్వీకారము

బసవేశ్వరుని ధర్మపత్నులు గంగాంబిక, నీలాంబికలని ప్రసిద్ధి. హరిహరకవి నీలాంబికబదులు మాయాదేవియను భార్యయున్నట్లు చెప్పియున్నాడు. బలదేవమంత్రి కొమార్తె గంగాబింకయని యున్నను హరిహరకవి బలదేవమంత్రి పేరును సూచించలేదు. గంగాబిక ఎవరి కొమార్తెయో అతడు చెప్పలేదు. అయితే ఈ విషయమును సింగిరాజ కవియు, సోమనాథుడును తమ బసవపురాణములలో స్పష్టపరచి యున్నారు. హరిహరుని అభిప్రాయముమేగకు కల్యాణమునకు బదులు మంగళవాడ బిజ్జలుని రాజధానియై యుండ సింగిరాజకవి "మంగళవాడ యనియెడు పట్టణము కల్యాణ పట్టణమయినది." మంగళవాడనే కల్యాణమని చెప్పియున్నాడు. దీనివలన రెండుచోట్ల రాజు వాసము చేయుచుండెనని తెలియుచున్నది. బిజ్జలుని మంత్రి సిద్ధదండాధిపుడను నతడుండెను. ఈతడు తన సంపదయంతయు బసవేశ్వరునికి చెల్లించెనని హరిహరకవి చెప్పగా సింగిరాజకవి అతనినే సిద్ధరస అనిచెప్పి యీతని కొమార్తె నీలాంబికను బసవేశ్వరునకు ఇచ్చి వివాహముచేసి తన సంపద నంతయు ఈతని పేరట దానముచేసినట్లు వ్రాసియున్నాడు. ఈ నీలాంబికకే మాయాదేవియను పేరుగూడ యుండియుండవచ్చును. బసవేశ్వరుని వివాహమునకు బలదేవమంత్రియు గురువులైన జాతవేద మునీశ్వరునియొక్కయు అభిప్రాయమును సమ్మతిని బడసెను. వివాహము కల్యాణ పట్టణమందు జరిగినది.

గంగాంబికతో బసవేశ్వరుని లగ్నమైనప్పుడు "శివరహస్యాగమ నిగమానుభవ వేద్యులైన మహంతులు, జంగములు వచ్చియుండిరి. వారిని ఉచితాసనాసీనులనుజేసి బసవేశ్వరుడు వారి పాదపూజచేసి శిర

ముపై పాదోదకమును చల్లికొని పెండ్లికుమారుడయ్యెను." లగ్నమైన తరువాత అఖిలమాహేశ్వరులకు ఇష్టార్థంబులనిచ్చి యాదరించి వారందరికి సాష్టాంగ నమస్కారములు గావించెను. [భీమకవి, బసవపురాణము]
దీనివలన బసవేశ్వరుని జననమునకు పూర్వము, అనంతరము వివాహ సమయమందును వీరశైవమతమునకు గురువులైన జంగమమాహేశ్వరులు అధిక ప్రచారమందున్నట్లు తెలియవచ్చుచున్నది.

వివాహమైన తరువాత బసవేశ్వరుడు తన భార్య గంగాదేవి అక్కనాగమ్మ ఆమెభర్త శివస్వామి వీరందరు మరల గురు దర్శనార్థమై కప్పడి సంగమునకు యరుదెంచిరి. సంగమనాథరూపుడైన ఇష్టగురు దేవస్థాన బహిర్ద్వారమున కరుదెంచి బసవేశ్వరులకు దర్శనమిచ్చెను. అప్పుడు సద్గురుమూర్తినిచూచి బెదరి సంభ్రమమనస్కుడై బసవేశ్వరుడు భయభక్తులతో గురుపాదముల పైబడి నమస్కరింప గురువు తన కరంబుల లేవనెత్తి కుశలప్రశ్నలువేసి తన ప్రక్కన కూర్చుండబెట్టుకొని ఈ క్రింది విధముగా ఉపదేశమొసంగెను. "౧. శివలాంఛనమున్నవారిని శివుని వలె భావించుము. వారి సద్గుణములనుగాంచి గౌరవింపుము. అట్టివారు తిట్టినను, కొట్టినను శరణనుము. ౨. నీకు శత్రువైనను శివలింగధారియని తెలిసినచో అతనిని మిత్రుడనియే భావించుము. ౩. చేపట్టిన నియమమును విడువక ఆచరించుము. ౪. భక్తులకులములను అట్టివి ఇట్టివని హేళన చేయకుము. ౫. శివభక్తుల నిందచేయువారిని దండించుము. ౬. వేదోక్తమైన భక్తినే ఆచరించుము. ౭. భక్తితోడనే ప్రసాదమును స్వీకరింపుము. ౮. పరస్త్రీ పర ద్రవ్యముల నాశింపకుము. ౯. పరుల నిందింపకుము. ౧౦. గురులింగ జంగముల నీశ్వరుడనియే తలంపుము. గురులింగ జంగముల త్రివిధ ప్రసాదముల సమభావనతో స్వీకరించుము. ౧౧. భక్తులను చూచినతోడనే లేచి చేతులు ముకుళించి నమస్కరించి వారి సద్గుణములను పొగడుము. [బసవపురాణము]

ఇట్లు బసవేశ్వరునికి ఆయన ధర్మపత్నియైన గంగాంబికకు తరుణప్రాయమున గురూపదేశమైన కారణమున అది వారి మనస్సులపై ముద్రవేసినట్లులైనది. ఈ గురూపదేశ బలమువలన బసవేశ్వరుడు సమస్త ప్రపంచమునకు ఉపదేశమిచ్చుటకు సమర్థుడయ్యెను. గురూప దేశబలమే బసవేశ్వరులను వచనకవితాధురీణుని గావించినది. హరిహర సింగిరాజకవులు బసవేశ్వరుడు వచనకవితాపటిష్ఠుడని ఏకాభిప్రాయ మును వెలిబుచ్చి గౌరవించిరి.

హరిహర కవియు యొక మాహేశ్వరుడు రచించిన పురాతన గద్యపద్యంబుల విరియును బసవేశ్వరుని గీతలందు "వేడుకొన్న శరణులకు ఇవ్వకుండినచో శిక్షించుము కూడలసంగా వినుము! [బసవపురాణము] యని ఉల్లేఖించియున్నందున బసవేశ్వరుని గీతలందలి యీవచనములను యొక మాహేశ్వరుడు కళింగదేశవాసియైన మహాదేవశెట్టి యను వారి ముందు చెప్పెననియు, అతడాశ్చర్యపడి కల్యాణమున కలుదెంచి బస వేశ్వరునివలన ముత్యరత్నములను యాచించికొని పోయెననియు హరి హరుడు స్పష్టపరచి యుండుటవలన బసవేశ్వరుని కాలమునందే వారి వచనములు కంటె పూర్వుల వచనములు ప్రచారములో యుండినవని స్పష్టమగుచున్నది.

సింగిరాజకవియు బసవేశ్వరునియొక్క అనేక వచనములను ఉల్లేఖించియున్నాడు. బసవేశ్వరావతారమును చేర్చియేడుమారులు భవాంతరములందు శివభక్తుడనై జనించితినని చెప్పికొన్న బసవేశ్వరుని వచనమందు "అయ్యా! నీవు కరుణించిన సప్తజన్మములందు శివభక్తుడనై జన్మమందక పోయినచో నీమీద ఒట్టు. నీయాజ్ఞ, ప్రమథులమీద ఒట్టు. అయ్యా! ప్రథమ జన్మము శిలాదుసిపుత్రుడనై నందికేశ్వరుడను పేరు వచ్చినది. ఆరవ భవాంతరమందు వృషభ గణేశ్వరుడను పేర బరగి

ఏడవభవాంతరమున బసవ గణేశ్వరుడను పేరట నీయొక్క శ్రేష్ఠప్రసాద స్వీకారమునకు యోగ్యునిచేసి నన్ను నిలుపుకొనియున్నారు. ఈ కారణ మున కూడల సంగమదేవా! నీవు కరుణించిన భవాంతరములందు నే నలుదెంచుచున్నానయ్యా! [సిం, రా. పు.] బసవేశ్వరుని వచనములను పరిశీలించినచో వారు వేద, ఉపనిషత్తుస్మృతి, శివాగమ, పురాణములను తనకంటె పూర్వుల చరిత్రలను కూలంకుషముగా అభ్యసించి యుండె నని స్పష్టమగుచున్నది. ఉదాహరణకై అట్టి కొన్ని వచనములను యీ క్రింద వివరించడమైనది.

లింగార్పితము కానట్టి యెట్టి పదార్థము గాని సేవింపకూడదని శివాగమాధారమును ఎత్తి చూపుచు వారొకవచనమున ఇట్లు రచించి యున్నారు.

"వరం ప్రాణ పరిత్యాగశ్చేదనం శిరసోపివా
నత్వనభ్యర్చ్య భుంజీయాత్, భగవంతం త్రిలోచనం."

యనునట్లు దేహధర్మము తనకైనంతకాని కూడలసంగని పూజింపక నిలువలేను. ఈశ్వరుని మహిమను పొగడునప్పుడు వేదమంత్రములు వున్నవి వున్నట్లు ఉదహరించి యుండుట ఈ క్రింది వచనములవలన తెలియుచున్నది.

కైలాసమందలి నందివాహనుడైన సద్యోజాతుని వాకిటి ముందే ఘోషించుచున్నావే చూడగా! శ్రుతులు నాలుగు వేదములు.... "భర్గోదేవస్య ధీమహి"యనునట్లు కూడల సంగముని విడచినచో వేరు దైవములేదని వేదము చెప్పుచున్నది.

"శ్రుతిశిరముపైన" "అత్యతిష్ఠద్దశాంగుళుని గూర్చి నేనేమి చెప్పుదునయ్యా! ఘనంబునకు ఘనమహితాత్ముడు మనంబునకగోచరుడు అణోరణీయాన్ మహతో మహీయాన్" మహదానపరుడైన కూడల

సంగమదేవుడు.

ఎచ్చట చూచిన అచ్చటనీవె దేవా! సకల విస్తారరూపుడవు నీవేదేవా! విశ్వచక్షువు నీవేదేవా! విశ్వతో ముఖుడవు నీవేదేవా! విశ్వతో బాహుడవు నీవేదేవా! విశ్వతిపాదుడవు నీవేదేవా! కూడలసంగమదేవా!

బసవేశ్వరుడు వేదముల జదివిన బ్రాహ్మశిరము పోయి యుండెకిది మొదలగు కొన్నివచనములందు వేదమును ఖండించి యుండుట చూచి ఆయన వేదనిందకుడగునని కొందరు తలంచిరి. ఇట్లు తలంచుట మూర్ఖతసమగును. వేదబాగములందు కానవచ్చుచున్న హింసావాదమును బసవేశ్వరుడే కాదు వీరశైవసిద్ధాంత స్థాపనాచార్యులు సహితము ఖండించెదరు. ఇట్లు ఖండించి యుండుటవలన వారి వైదికత్వమునకు చ్యుతి యెపియులేదు.

నూతన బసవదంపతులు గురూపదేశమును బడసి గురుస్థానమైన కప్పడి సంగమ క్షేత్రమునుండి కల్యాణ పట్టణమునకు పోవునప్పుడు గురుసాన్నిధ్యమును విడువలేక దుఃఖితులైరి. "నీ మహిమ కల్యాణమునందు ప్రకాశించవలసియున్నది పోయిరమ్ము బసవేశ్వరా"! యని గురు బసవేశ్వరుని సమాధానపరచి పంపివేసిరి.

గురు కృపవలన సిద్ధపురుషుడైన బసవేశ్వరునికి ముందే కల్యాణపట్టణమందు అసాధ్యమైనదేదియు లేకపోయినది. వీరు తమ దయాళుత్వము, సదాచారము, శివభక్తి గురుజంగమ భక్తియుతుండగుచు అందరిని తనవైపు త్రిప్పికొనిరి. జంగమ దాసోహమువలన క్రియాసిద్ధిని బడసెను. తాను చెప్పెడి ప్రకారమై నడచుకొనుచుండెను. ఆయన నుడువులు త్రికరణ శుద్ధమైనవనునది యీ క్రిందివచనమువలన తెలియు చున్నది.

నుడివినచో ముత్యపు హారమువలె యుండవలెను. నుడివినచో

స్ఫటికపుశిలాకవలె స్వచ్ఛముగా వుండవలెను. నుడివినచో మాణిక్యదీప్తి వలె యుండవలయును. నుడివినచో లింగముమెచ్చి ఔనౌననవలెను. ఈ వచనమువలన ఎవరుగాని చాలహెచ్చరికతోడ దైవసాక్షియై మాట లాడవలయుననునది నేర్చుకొనవలయునని స్పష్టమగుచున్నది.

బసవేశ్వరుని గుణ సంపత్తి వలన బిజ్జలుడు సంతుష్టుడై తన ధనా గారాధ్యక్షునిగను, సైన్యాధ్యక్షపదవియు కట్టబెట్టెను. హరిహరకవియు బసవేశ్వరుని గురించి "సర్వభాండారమంతయు నీకె బసవణ్ణా!" బసవణ్ణ దండనాథం, బసవదేవం ప్రసన్న దండనాథల యని వర్ణించియుండుట చూచినచో బసవేశ్వరుడు బిజ్జలునివలన ఈ రెండు అధికారములను స్వీకరించియుండెనని తెలియుచున్నది. అందుకుగాను బసవేశ్వరునికి వార్షికవేతనము నూటొక్క హొన్ను యివ్వబడుచుండెను. బసవేశ్వరుడు తన వెతనమునంతయు జంగమారాధనకే వెచ్చించుచుండెను. వీరు మహాత్ములని తెలిసినపిమ్మట బిజ్జలుడు తన రాజభవన కోశాధ్యక్షుడనునది మరచి సాక్షాత్ సంగమేశ్వరుడని యెంచిచూచుట ప్రారంభించెను.

భీమకవియొక్క బసవ పురాణమునందు బలదేవమంత్రి గతించిన తరువాత అందరి ప్రార్థనమేరకు బిజ్జలుడు సమస్త భాండా గారాధ్యక్షులపైన ప్రధాన భాండాగారాధ్యక్షునిగా నియమించెనని యున్నది.

సింగరాజకవి.... ....ప్రధాన పట్టం కట్టెదను, అను వచన మునుబట్టి బిజ్జలుడు తుదకు బసవేశ్వరునకు "ముఖ్యమంత్రి" పదవినే ఇచ్చెననునది స్పష్టమగుచున్నది.

మహాత్ముడైన బసవేశ్వరుడు దక్షతతో రాజ్యపాలన చేయుచుండెను. బిజ్జలుడు బసవేశ్వరుని బహుళ విశ్వాసముతో గాంచు చుండెను. అయితే రాజాస్థానమునందున్న ఇతర అధికారులు బసవేశ్వ

రుని యున్నతిని జూచి సహించలేకపోయిరి. అసూయాపరులు బిజ్జలునకు దుర్బోధ చేయుచునేయుండిరి. రాజొకసారి కుపితుడగుచు యొకసారి పొగడుచు ఇట్లు సాగుచునేయుండెను. ఈ విరసము రాగూడదనియె బిజ్జలుడు తన సోదరివలె రక్షించుచున్న రససిద్ధరస కొమార్తెయైన నీల లోచనను బసవేశ్వరునికి వివాహము గావించి యుండెను. బసవేశ్వరుడు భార్యలిద్దరిని సమాన ప్రేమతో చూచుచు సుఖముగా సంసారము గావించుచుండెను. [సిం. రా. పు.]

ఇట్లుండ ఈశ్వరానుగ్రహమున గంగాంబిక గర్భమందు పుత్రజననమయ్యెను. ఆ శిశువుకు సిద్ధరసని నామకరణముచేసిరి. తమ ముద్దు కొమారునిగాంచుచు దంపతులు ఆనందపడుచుండిరి. నీలాంబికకు సంతానమైనట్లు కనబడదు. బసవేశ్వరుడు గురు జంగములను శివునిగా భావించి భక్తిమార్గమును వదలక తన సంపాదనయంతయు గురుజంగ ములకు శివశరణులకు అన్న సంతర్పణకై వినియోగించుచుండెను. ఇట్టి సందర్భమున పూజ్యులెవరు? పూజించువారెవ్వరు? స్వామి ఎవరు? సేవకులెవరు? యను ప్రశ్న ఉదయించడము సహజము. బసవేశ్వరు డప్పుడు యొక నిర్ణయమును ఇవ్వవలసివచ్చినది. వీరశైవ శాస్త్రనిర్ణయమే అది. భక్తుడు తాత్వికముగా ఎట్టి యున్నతిగాంచినను జంగములవలె పూజజేసుకొనగూడదనునది. ఈ క్రింది వచనమువలన స్పష్టమగుచున్నది.

"భక్తుడై లింగజంగములనే పూజించవలెను
భక్తుడై తన్ను పూజించుకొనుట ఎంతయ్యా?
స్వామి భృత్య సంబంధమెట్లయ్యా పూర్తియగుట
కూడల సంగమదేవా! కన్నులను కట్టి అద్దము చూపినట్లు."

దీనివలన "భక్త మాహేశ్వరులనువారు వేరువేరు వర్గము లుగా బసవేశ్వరునకు పూర్వము మరియు ఆయన కాలమందును వ్యాప

కమై యుండిరని అర్ధమువలెనే స్పష్టమగుచున్నది.

బసవేశ్వరునియొక్క యీ సుగుణరాసిని మెచ్చిన శరణులు వారిని ముక్త కంఠముతో పొగడసాగిరి. "బసవరాజా! నీవు గురులింగ జంగములను సమాన దృష్టితో చూచెదవు. శరణులను సంగమేశ్వరుడని తెలిసికొనినారు అడిగినది. లేదనక ఇచ్చెదవు. జంగమప్రాణివైతివి. శివ లింగార్పితము కాని దానిని మూచూడ దేరవు. పరస్త్రీలను కన్నతల్లివలె చూచెదవు. పరద్రవ్యమును కల్మషమని భావించెదవు ఇచ్చినమాట తప్పవు. పట్టినపట్టు విడువవు, చేసినదానమును మరల తలంపవు నీకు కామములేదు, క్రోధములేదు, లాభములేదు, మాత్సర్యము, మదములేదు నిన్ను వర్ణించుట మాకసాధ్యము. [బ. రా. దీ.]

ఇట్లు నడచుచున్నంత దేశదేశములనుండి అనేక మహిమాన్వి తులు బసవేశ్వరుని చూచుటకు వారివలన దానమును స్వీకరించుటకు తండోపతండములుగ యేతెంచుచుండిరి. వారిలో వీరశైవులనేకులు [బ. పు.] కొందరు శిరస్సుపైన, కొందరు ప్రక్కన, కొందరు రెట్టకు, కొందరు కంఠమునకు కొందరు వక్షస్థలముపైన లింగమును ధరించు కొని వచ్చియుండిరి. దీనివలన బసవేశ్వరుని కాలములో వేర్వేరు దేశ ములలోగూడ శివలింగధారులైన వీరశైవుల సంఖ్య అపారముగా యుండెనని తెలియుచున్నది.

బసవేశ్వరుడు స్తోత్రప్రియుడుకాడు. శరణులు తన్ను పొగడినప్పుడంతయు పొగడి పొగడి నన్ను బంగారుశూలమున కెక్కించె దరని చేతులుజోడించి మొక్కి శరణువేడికొనుచుండెను.

బిజ్జల చరిత్రయనునది బసవేశ్వరుని నిందించుచు వ్రాసిన కావ్యము. అందులో బసవేశ్వరుడు బిజ్జలునియొద్దకు భిక్షకుగాను యొక మాయ వేషధారి జంగముని పంపెననియు అతడచ్చటికిపోయి తాను

కైలాసమునుండి వచ్చిన మాయా కోలాహల, రేవణసిద్ధుడనని చెప్పె ననియు వ్రాసినది చూచినచో ఆ సమయమందుకూడా వీరశైవ మతా చార్యులైన రేవణసిద్ధుని ప్రభావము ప్రసిద్ధమై యుండెనని తెలియు చున్నది.

సింగిరాజ పురాణమందు వచ్చియున్న బసవేశ్వరుని వృషభ ముద్రాంగుళియము కథనుగాంచినచో బసవేశ్వరుడు తనహస్తమందు వృషభ ముద్రగల యుంగరమును సదా ధరించుకొను చుండెనని తెలి యును. ఒకసారి అసూయాపరుడొకడు బసవేశ్వరుడు బిజ్జలుని అలిగి యని భావించి చేతులు జోడించెను. ఆసమయమందు తనచేతి వ్రేలి యందున్న వృషభ ముద్రగల ఉంగరమును తన ఫాలభాగమున త్రిప్పు చున్నాడని నిందమోపుదురు. ఆ సమయమందు ఆయన బిజ్జలునకు ఉపదేశము చేయునప్పుడు రేవణసిద్ధుడు త్రావిన పాయసము కథ, మాస నూరుమంగినందు నురిగి, కతారుల పెట్టియున్నకథలు స్పష్టపరచు చున్నందున ఈ రేవణసిద్ధునిపైన బసవేశ్వరునికి అపారమైన భక్తి యుండెనని స్పష్టమగుచున్నది. [సిం. రా. పు.]

బసవేశ్వరునియొక్క కేతకి కుసుమ మహిమా సమయమందు కల్యాణ పట్టణమున శివలింగధారులైన మాహేశ్వరులు అసంఖ్యాకులు యుండిరని స్పష్టమగుచున్నది.

ఒకసారి బసవేశ్వరుడు అడిగినవారికి అడిగినది యిచ్చునను నది పరీక్షించుటకు వచ్చిన జంగమ వేషధారియైన శివుడు తన ఫాల మున కన్నొకటి కావలయునని యడుగును. జ్ఞానియైన బసవేశ్వరుడు ఇతడు శివుడని తెలిసికొని అతని ముఖమునకెదుట యొక అద్దము నుంచగా అందులో శివునకు తనఫాల నేత్రముకనబడి సిగ్గుపడి తల వంచుకొనెను. బసవేశ్వరుడు ఆక్షణమే అతని పాదములకు నమస్కరించి

దేవా! ఇట్లెందుకు మాయావివై పరీక్షించెదవు? నీకు వచ్చిన కొరత ఏమి? నీ ప్రమథగణ సమూహమందు పండితయ్యడు, నీ మోహపు పండితుడు, నీ సిరిపతి పండితుడు, నీ కవీశ్వరులు [బ, స. పు.] పండితారాధ్యులు నీకు ప్రేమంపు ప్రమథగణంగులు కారా? యని శ్రీశైల పీఠముయొక్క ఇద్దరు గురువులను బసవేశ్వరుడు పొగడి యుండడము చూడగా ఈయన వీరశైవ మతాచార్యులందు అపారమైన భక్తి గలిగి యుండెననునది స్పష్టమగుచున్నది.

బసవేశ్వరునియందు ఒనగూడిన గురుదేవతా భక్తి, దయార్ద్రస్వభావము, దీన రక్షణోత్సాహము, దేశోద్ధారను గావింపవలెనను ఆతురత యీ సద్గుణములకంతయు వారి గురువులైన జాతవేద మునీశ్వరుని సదుపదేశమే కారణమనునది మనము పదేపదే తెలుసుకొన వలయును. ఈ గురు కృపవలన బసవేశ్వరుడు మంత్రసిద్ధుడు, మహిమాన్వితుడును అయ్యెను. ఇంతయ్యును ఆయనయందు అహంభావము. అసూయా ద్వేషాదులు ఎంతమాత్రము లేవు. "నాకంటె చిన్నవాడు లేడు" యను వారివచనమె మహా మంత్రమువలె వారిని మహోన్నతికి తెచ్చినది.

ప్రభుదేవుని వలన జ్ఞానోపదేశము

ప్రభుదేవుడు బసవేశ్వరునిగూడి కల్యాణ పట్టణమందు లింగాంగ సామరస్యగోష్ఠిని జరిపెనని హరిహరుని బసవరాజ దేవరగడ యను గ్రంధమందు సంక్షేపముగా వ్రాయబడియున్నది.

సింగిరాజ పురాణమునందు అల్లమ ప్రభుదేవుని విచారమును

ఎక్కడను వ్రాయబడియుండలేదు. 48వ సంధియందు మా త్ర ము బిజ్జలునివలన శివశరణులకు గౌరవపూజ చేయించునప్పుడు బసవేశ్వరుడు శరణులందరికి సూన్యసింహాసనము నేర్పచిరి. దీనిని సింగిరాజకవి దివ్య సింహాసనమని వర్ణించియున్నాడు. బసవేశ్వరుడు ఈ సింహాసనమందు శరణులందరిని కూర్చుండబెట్టిరి. బిజ్జలుడు పూజచెల్లించిన యనంతరము వీరిలో సభాపతి ఎవరని విచారించెను. దానికి బసవేశ్వరుడు శివశరణులు సర్వతోముఖులు. వీరందరు సమానులేయని తెలిపెను. ఇచ్చట పూజగొన్న శరణులందు శైవులు, కాలాముఖులు, పాశుపతులు యుండెరను వర్ణనయున్నది. [సిం. రా. పు.]

బసవేశ్వరుడు వీరందరిని సూన్యసింహాసనమునందు కూర్చొండబెట్టి ఇతర శరణులకు చేసిన సమాన పూజనేచేయుట బసవేశ్వరుని యొక్క మహావ్యక్తిత్వమును సూచించును. సూన్యసింహాసనము శరణుల సమానపూజకు రచితమైనదా? అల్లమ దేవప్రభులకుగాను రచితమైనదా? యన్నదానిని యోచించినచో సింగిరాజకవి అభిప్రాయమందు ఆ సింహాసనము శరణులందరికిగాను రచితమైయున్నదనియె తెలియుచున్నది. అట్లు లేనియడల యీ శరణుల పూజించుటలో సూన్యసింహాసనమందు అల్లమ ప్రభుదేవునికి అగ్రస్థానము చిక్కవలసియుండెడిది. సింగిరాజకవి తనకావ్యమందు ఎచ్చటను అల్లమ ప్రభుదేవుని పేరెత్తకుండుట పరమాశ్చర్యము.

తెలుగు బసవపురాణమందు బసవేశ్వరుడు అల్లమప్రభువును పూజించి వారికి అశేషప్రసాదమును నమర్పించి ఆశీర్వాదమును నొంది శివలింగాంగ సామరస్యబోధబడసిన విషయము విశాలముగా వర్ణింపబడియున్నది. అయితే సూన్యసింహాసన రచనా విచారమందులో రాతేదు. అయినను అసంఖ్యాకములైన బసవేశ్వరునియొక్కయు, ప్రభు దేవుని యొక్కయు వచనములను కూలంకషముగా అవలోకించినచో బసవేశ్వ

రుడు తన దీక్షాగురువైన జాతవేది మునీశ్వరునిపైన యుంచియున్నటు వంటి భక్తినె జ్ఞానగురువైన ప్రభుదేవునిపైనను ఉంచియుండిరని స్పష్ట మగుచున్నది. ఈ విషయమును "ప్రభుదేవుని కరుణవలన ప్రాణలింగ సంబంధ సమయమైయుండినది" యని బసవేశ్వరుడు తన వచనమందు స్పష్టపరచియున్నాడు. అల్లమ ప్రభుదేవుడు బంగారమును, ఇనుమును సమముగా జూచెడు సుగుణరాసియు తత్వజ్ఞానియునై యుండెను. వారి బోధవలన సర్వలింగమయం జగత్" యను విచారమును బసవేశ్వరుడు తెలిసిగొని బ్రహ్మజ్ఞానియయ్యెను.

బ్రహ్మజ్ఞాని తాత్వికదృష్టితోడ సర్వజీవులను సమముగా చూడవలయుననునది సత్యమైయున్నను, కర్మాంగమైన కులాచారమును విడవకూడదు. జాతి సాంకర్యమును చేయకూడదని ధర్మశాస్త్రము విధించుచున్నది. తత్వజ్ఞానియైన బసవేశ్వరుడు బహుసూక్ష్మముగా ఈ విచారమునెత్తికొని జాతి సాంకర్యమును నిషేధించి యుండెనను విషయము ఈ క్రింది వచనమువలన తెలియవచ్చుచున్నది.

ధృతిచెడి అన్యుల వేడుకొననట్లు
మతిచెడి పరులను పొగడనట్లు
పరసతి రతికి మనసుపోని యట్లు
శివపథమూనని వారిపై సహవాసము చేయనియట్లు
"అన్యజాతీయ సంగమం" చేయనట్లు
నన్ను ఆజ్ఞాపించు కూడలసంగమ దేవా!

ఈ వచనమందు వచ్చినట్టి "అన్యజాతీయ సంగమం" శబ్దము జాతి సాంకర్యము అను అర్థమునిచ్చుచున్నది. శివాగమాజ్ఞులైన బసవేశ్వరుడు శివాగమమందు వచ్చియున్న

శివోక్తాం జాతి మర్యాదాం
యోతీత్య భువి వర్తతే
స భాండాల ఇతిజ్ఞేయః
సర్వకర్మ బహిష్కృతః॥

యను ప్రమాణమును అవలోకించి ఈపైన చెప్పిన ప్రకారము జాతి సాంకర్యమును నిందించి యున్నాడనునది స్పష్టమగుచున్నది.



బసవేశ్వరుడు, చన్నబసవేశ్వరుడు

బిజ్జలునివలన బసవేశ్వరుడు సూన్యసింహాసనమందు గణ పర్యమును చేయించిన తరువాత సంతుష్టుడైన బిజ్జలుడు బసవేశ్వరుని విశ్రాంతి గైకొమ్మనిచెప్పి చన్నబసవేశ్వరునికి మంత్రి ముద్రాధికార సహితముగా దండనాయక పదవిని నొసంగెను. [సిం. పు.]

దీనివలన బసవేశ్వరుని పదవులే చన్నబసవేశ్వరునికి లభించి ముందతడు బసవేశ్వరునికూడి ఉపదండనాయకుడై రాజ్యభారము నడి పెనని తెలియుచున్నది.

చన్నబసవేశ్వరుడు, శివస్వామి, అక్కనాగమ్మ దంపతుల కుమారుడని పూర్వకవుల అభిప్రాయములవలన స్పష్టమగుచున్నను, చన్నబసవపురాణ కర్తయైన ఆధునికకవి విరుపాక్ష పండితుడు చన్నబస వేశ్వరుని మహిమను మెరపించబోయి ఆయన జననమునకే కళంకము తెచ్చిపెట్టియున్నాడు. చన్నబసవేశ్వరునికి శివస్వామి తండ్రియని పూర్వ కవులవలెనె తానుగూడ స్పష్టపరచియున్నచో చన్నబసవ పురాణమునకు

చాల విలువ వచ్చియుండెడిది. ఈ విధముగనే చన్నబసవ పురాణమందు కొన్నిచోట్ల అపసవ్యములు కానవచ్చుచున్నవి. ఇట్లగుటకు కారణము కవి కాలమందలి స్వార్థుల బలిమియని స్పష్టమగుచునే యున్నది. ఉదాహరణార్థము, చన్నబసవేశ్వరునివలన సిద్ధరామన్నకు శివదీక్షయైనట్లుగా వ్రాసియుండడమొకటి. పూర్వకవియైన రాఘవాంకుని సిద్ధరామ చరిత్ర మందు శ్రీశైల మల్లికార్జునుడు గురు రూపముతో సిద్ధరామన్నకు శివ దీక్షయొసంగినట్లు వ్రాయబడియున్నది. దీనివలన శ్రీశైలపీఠాచార్యులే సిద్ధరాముని దీక్షాగురువులగుదురు. విరూపాక్ష పండితునకు తనకంటె పూర్వకవియైన రాఘవాంకుని కృతుల పరిచయమున్నను ఇట్లు స్వతంత్రించి వ్రాయుట అసంగతము. సిద్ధరాముడు రాఘవాంకుని జంగమ జ్యోతియు, స్వతంత్రగురువు అయ్యుండెనని స్పష్టమగుచున్నది.

దివ్యజ్ఞానియైన చన్నబసవేశ్వరుడు బాల్యమునుండి బసవేశ్వరుని శుశ్రూషయందున్న వాడౌటవలన బసవేశ్వరునికున్న సద్గుణములన్నియు యీతనియందు నెలకొనియుండినవి. కల్యాణ క్రాంతి కాలమందును, తుదివరకు శరణులను కాపాడిన యశస్సు చన్నబసవేశ్వరునికి దక్కినది. చన్నబసవేశ్వరుడు శివైక్యమైన "ఉళవి" యను క్షేత్రమున దేదీప్యమానముగా విరాజిల్లుచున్నది.



బసవేశ్వరుడు, సిద్ధరామేశ్వరుడు

శ్రీజగద్గురు రేవణసిద్ధులవారి కృపాకటాక్షమువలన జనించిన సొన్నలాపురము సిద్ధరామేశ్వరుడు తన సమకాలీనులైన బసవేశ్వరుడు, చన్నబసవేశ్వరుడు, అల్లమప్రభువు మొదలగువారితో కల్యాణపట్టణ

తత్త్వగోష్ఠిని జరిపించెనని అనేకులు వ్రాసియున్నారు. అయితే బసవ పురాణమువలన యీ విషయము స్పష్టము కావటములేదు. సిద్ధరామే శ్వరుని భక్తులు కొందరు ఆయనను చూచి" స్వామి! తాము ప్రతి నిత్యము కైలాసమునకు పోయివచ్చుచున్నారు! మీవలెనే బసవేశ్వరుడుకూడ పోయి వచ్చెదరట, ఇది నిజమేనా? యని యడిగినట్లునూ సిద్ధరామేశ్వరుడది నిజమని రూఢిపరచినట్లును తెలుగు బసవ పురాణమునందున్నది. అయితే సిద్ధరామేశ్వరుడు కల్యాణపట్టణమునకు పోయి అనుభవగోష్ఠియందు పాల్గొన్న వివరమా గ్రంథమందు లేదు.

అదియుగాక సిద్ధరామేశ్వరుని పూర్ణచరిత్రకు సంబంధించిన రాఘవాంకకృత సిద్ధరామేశ్వర చరిత్రయందుగూడ సిద్ధరామేశ్వరుడు కల్యాణపట్టణమునకు పోయిన విషయము వ్రాయబడలేదు.

అయితే బిజ్జలుని మరణానంతరము అతని తమ్ముడైన కర్ణ దేవుడు తనకు కల్యాణ రాజ్యపట్టాభిషేకము చేయుటకు రావలెనని సిద్ధ రామేశ్వరునికి కానుకల సహితముగా ఆహ్వానపత్రిక పంపుకొనిరనియు సిద్ధరామేశ్వరుడు దానిని తిరస్కరించెననియెడు వివరములున్నవి. [సిద్ధరామచరిత్ర హస్తప్రతి]

అల్లమ ప్రభుదేవుడు సోన్నలాపురమునకు నేరుగా వచ్చి సిద్ధరామేశ్వరునితోగూడ అనుభవ గోష్ఠినిజరిపి యోగీశ్వరా! నీ సృష్టియే వేరు. దీనికి సంతోషించితినని చెప్పి కదళీవనమునకు ప్రయాణము చేసిన విషయము ఈ కావ్యమందున్నది. [సిద్ధచరిత్ర హస్తప్రతి]

ఇట్లు రాఘవాంకకవివలన సిద్ధరామేశ్వరునిగూర్చి రచి యించిన సిద్ధరామచరిత్ర మూలకావ్యమందు సిద్ధరామేశ్వరుడు కల్యాణ పట్టణమునకు పోయినట్లెక్కడను రాలేదు. అదియుగాక చన్నబసవేశ్వ రుని విషయము అందులో లేనిదానివలన కల్యాణ పట్టణమున చన్న

బసవేశ్వరునివలన సిద్ధరామేశ్వరునకు శివదీక్ష అయ్యెనని చన్నబసవ పురాణమందు విరూపాక్షపండితుడు వ్రాసినట్టి కథ కేవలము స్వకపోల కల్పితమని స్పష్టమైనది. అయితే సిద్ధరామేశ్వరుడు బసవేశ్వరుని సమ కాలీనుడగుటచేతను, సొల్లాపురము కల్యాణపట్టణమునకు సమీపమం దుండుటనుబట్టియు, పరస్పర మహిమలలో వారు పరిచితులై యుండిరి. సిద్ధరామేశ్వరుడు భక్తులముందు బసవేశ్వరుని పొగడినట్లుగా బసవేశ్వరుడు గూడా వచనములందు సిద్ధరామేశ్వరుని పొగడియున్నాడు.

"మా కూడలసంగ నిశరణమందున్న మేర మీరిన నిస్సీమ సిద్ధరామ" యనుమాట అట్లేయుండుగాక ప్రభువే!


ఇదే ప్రకారము బసవేశ్వరుడు తన గురువును సాక్షాత్ సంగమేశ్వరుడని భావించి పొగడునప్పుడు

నాదుగతిమతి నీవె చూడయ్యా!
నాగురువు పరమగురువు నీవె చూడయ్యా!
నా యంతరంగ జ్యోతి నీవె చూడయ్యా
కూడలసంగమదేవా! నీవె నా గురువు
నెనే నీ శిష్యుడనునది నీ శరణుడైన
సిద్ధరాముడెఱుంగును కృపయుంచుము ప్రభూ!

యని సిద్ధరామేశ్వరుని ఎత్తిచూపియున్నందున వీరిరువురు అన్యోన్య విశ్వాసముతో సమానస్థాయిలో ప్రకాశించుచుండెరని స్పష్టమగుచున్నది.

సిద్ధరామేశ్వరుడు శ్రీశైలమల్లికార్జునునివలన మూడవ నేత్రమును బడసి సొన్నలాపురమును రెండవ శ్రీశైలముగాజేసి మల్లికార్జున మందిరము, రేవణసిద్ధ మందిరములను, తటాకములను నిర్మాణము

చేయించి సిద్ధరామేశ్వర మందిరమందు దివ్యజ్యోతియై ఇంతవరకు ప్రకాశించుచున్నాడు. ఈ మహితాత్ముని యుత్సవము ప్రతి సంవత్సరము వైభవముగా నడచుచున్నది. ఈ గురుపుంగవుల సమాధిసందర్శనము వలన అనేకులు కర్మనిర్ముక్తులై ఇష్టార్థముల బడయుచున్నారు.



మహామహంతర గురుమఠమందు బసవేశ్వరుల విచారణ

కల్యాణపట్టణమందు రేవణసిద్ధుల శిష్యులైన ఘనలింగి రుద్రిమునియనువారు మహామహంతయనెడు అధికారులై భక్తితోడ వచ్చెడి శిష్యులకు వీరశైవదీక్ష యొసంగుటయు, వారి ఆచారు విచారములను సుధారణచేయుటయు, అనాచారులను దండించుటయు మొదలైనకార్యభారమును వహించియుండెరి. ఈ మహంతుల మఠము వీరిదే యైయుండెను. ఇట్లు ధర్మాదర్మ విచారణ జరిపెడి యొకగురుమఠము కల్యాణపట్టణమందుండెనని సింగిరాజకవి స్పష్టపరచియున్నాడు. ఈగురుస్థానమఠము త్రిపురాంతకుని చెరువు ప్రక్కన ఇప్పటికి ఘనలింగి రుద్రముని మఠము లేక మరిదేవరగుట్టయను పేరట ప్రసిద్ధమైయున్నది. ఈ రుద్రమునిస్వాములవారు కల్యాణపట్టణక్రాంతి జరుగువరకు అక్కడనేయుండి శరణులను కాపాడిరి.

ఒకసారి కల్యాణపట్టణమందు సత్యనాథుడను యొక వీరశైవ శరణుడు మహా తపస్వియై యుండినను వేశ్యాలంపటుడై వేశ్యయొక్క నిర్బంధముతో తన శివలింగమును బసవేశ్వరుని హస్తమం

దుంచి దీనిని నీవు నా పేరట సరిగాపూజించుము. దీనికి సమర్పించిన ప్రసాదమును నాకు పంపుమనిచెప్పి వెంటనే కనుమరుగయ్యెను. ఈ శరణులను శివుడని నమ్మిన బసవేశ్వరునికి భయమయ్యెను. అయినను నిరపాయుడై శివాజ్ఞయని భావించి సత్యనాథుడు చెప్పినప్రకారము జరుపుచువచ్చెను. ఈ వార్త మహంతుల మఠాధిపతులకు తెలిసెను. ఈ మఠాదిపతులు మహాచార్యులై రుద్రముని స్వాములవారే యై యుండవచ్చును. వీరశైవులు పాదోదకమును స్వీకరించు సమయమున "దీక్షాగురువే, శిక్షాగురువే, మోక్షగురువే, గురువునకు గురువే, పరమ గురువే, పరామారాధ్యుల మహామహంతుల పాదపద్మములకు శరణు శరణార్తి గురువే! గురు పాదోదకమును స్వీకరించుటకు అజ్ఞ కావలయును యని ప్రార్థించుపద్ధతియున్నది. ఇక్కడవచ్చిన మహంతులేమహాచార్య పదాధ్యక్షులు. వీరే కల్యాణపట్టణ మహామహంతుల మఠమునకు అధిపతులనుట స్పష్టమగుచున్నది.

ఆ మఠముయొక్క గురువులు పై జెప్పిన సత్యనాథుని విచారమును తెలిసికొనుటకు బసవేశ్వరులను పిలిపించిరి. బసవేశ్వరునితో గూడ చన్నబసవేశ్వరుడు, జగదేవుడు, సోడ్డళబాచిరాజు, మధురరస, హడుపదప్పన్న, కేశవరాజు వీరెల్లరు ఈ మఠమునకు వచ్చిరి. మఠ గురువులు బసవేశ్వరా! నీవు మహామహిముడవు, మహాశివభక్తుడవు, సత్యనాథుడు లింగమునివ్వగా నీవు తీసుకొనవచ్చునా! ఇదియోగ్యమా! యని విచారించిరి.

అప్పుడు బసవేశ్వరుడు దేవరా అవధరింపుడు! సత్యనాథుడు మహాశివశరణుడు. అతడు లింగప్రసాదమువలననే జీవించుచున్నాడు. లీలా విలాసులైన శరణులు శివస్వరూపులై చేసెడిలీలలు నాకుతెలిసును నాకు తెలియక తనకుతానై వచ్చి నా హస్తమందు లింగమునుంచి పారి

పోయిన, నేను చేయునదేమి? నిరపాయముగా నిష్టతో ఆలింగమును పూజించి అతడు చెప్పినట్లుగా ఆ లింగమునకు నైవేద్యముచేసిన ప్రసాదమును పంపుచున్నాను. నాదేమి తప్పులెదు. ఈ దినము ఆతని మహిమను పరీక్షించి మీయొద్దకు స్వయముగా వచ్చునట్లు చేయుదును. అప్పుడు మీకు అతని మహిమ తెలియవచ్చునని అజ్ఞబడసి గృహంబునకు జనెను.

అదే దినము రాత్రి బసవేశ్వరుడు సత్యనాథుని పరీక్షింపవలెనని అతని లింగమునకు నైవేద్యమిడకుండ ఆ ప దా ర్థ ము ను పంపించెను. సత్యనాధుడు దానిని భుజించక హా! చెడితిని ఇక నాకు అంత్యకాలము సమీపించినదని వేశ్యకుచెప్పి బసవేశ్వరునియొద్ద కలుదెంచి బసవేశ్వరా! నీ భక్తి నాకు చేజారినది. నేనింక ఖండితముగా యీ భూమియందుండను యని వచింపగా అప్పుడు బసవేశ్వరుడు "అదే మున్నను గురు సాన్నిద్యమునకు పోవుదము రమ్మని అతనిని పిలుచుకొని బసవేశ్వరుడు మరల గురు స్థానమునకు వచ్చిరి. అప్పుడు సత్యనాథుడు మరల బసవేశ్వరా! నీభక్తి నాకు చేజారినది నేనింక భూమియందుండను నా లింగమును చూపించుమని యడుగగా బసవేశ్వరుడు తన అరచేతియందున్న సత్యనాథుని లింగమును చూపించెను. అప్పుడు సత్యనాథుడు శివధ్యానాసక్తుడై తన లింగమందు ఐక్యమై మా య మయ్యెను.


దీనినిచూచి మహామహంత గురువులు సత్యనాధుని మహిమకు మెచ్చి బసవేశ్వరుడు నిరపరాధియని పొగడిరి. [సిం. పు.]

ఇట్లు కల్యాణపట్టణమందు బసవేశ్వరునిధర్మప్రచార సమయమందును, వీరశైవమత సంరక్షణకార్యమును నిర్వహించుచున్న యొక గురుమతము సుప్రసిద్ధమై తన కార్యములను నిర్వర్తించుచు బస

వాదిశరణులపై యుత్తమ ప్రభావము నావహించియుండెనని స్పష్ట మగుచున్నది.

దేశదేశములనుండి వచ్చెడు భక్తులు ఈ మఠమందు మొదట శివదీక్ష గైకొని గురువులిచ్చెడు యోగ్యతాపత్రమును బడసిన యనంత రమే వారికి బసవేశ్వరులవారి అనుభవమంటపమందు ప్రవేశ ముండి యుండవచ్చును. అట్లు లేకున్నచో ఈ మహామహంతుల మఠమునకు బసవేశ్వరుడు ముఖ్య శరణులయొద్ద కరుదెంచి తన తప్పొప్పులను విజ్ఞాపించుకొనెడు కారణమే యుండియుండదు. ఒట్టుకు ఈ మఠగురు వులు బసవేశ్వరునికి ధర్మప్రచార కార్యమునకు తమ పూర్ణానుమతిని ఇచ్చియుండిరని యీ కథాభాగమున తెలియవచ్చుచున్నది.

సింగిరాజకవియు ఈ మహామహంతుల మఠాధికారుల పేర్లను చెప్పకున్నను బసవేశ్వరుని కాలమందు కల్యాణపట్టణమున శివశరణుల యుద్ధార కార్యమును నిర్వహించుటయందు రుద్రముని స్వాములవారే అగ్రేసరులై యుండిరనియు, వీరే యీ మఠాధిపతిగా యుండిరని కూడా తెలిసికొన వలయును.



పతితోద్ధారము - కల్యాణక్రాంతి

బసవేశ్వరుడు వీరశైవ సిద్ధాంత ప్రకారము ఆచారములకు ప్రాధాన్యత ఇచ్చినట్లే జ్ఞానమునకు ప్రాధాన్యతనిచ్చి నడచుకొనెను. గనుకనె "మోక్షైక హేతుర్లింగధారణం" ముక్తికి అత్యావశ్యకమైన శివ లింగధారణ, శివలింగపూజాదులు సర్వమానవులకు జాతిభేదములేకుండ --

బడయవలసిన ఆధ్యాత్మిక సంపదలని బసవేశ్వరుడు ఘోషించియున్నాడు తత్వానుసంధానమునకు కారణమైన అనుభవ మంటపమందు స్పృశ్యా స్పృశ్యభేదము నెంచక అందరికి అవకాశమిచ్చెను. బసవేశ్వరుని తత్వ జ్ఞానము ఉపనిషత్తుల సారాంశమునే ప్రపంచమునకు చాటెను.

బసవేశ్వరుడు ఈ తాత్విక విచారములో అందరు దేవుని యొక్క బిడ్డలేయని భావించి పతితులను, అస్పృశ్యులను ఉద్ధరించుటకై వారియందు సదాచార శీలాదుల నెలకొనునట్లు ప్రయత్నించెను. అనుభవ మంటపములో వారందరికి ప్రవేశానుకూలమేర్పరచెను. నిదానముగా అనేకులు సదాచార సంపన్నులై శరణులై ప్రకాశించిరి. బసవేశ్వరుడట్టి శరణులను సాక్షాత్ శివుడని పొగడెను. ఇట్లు అస్పృశ్యోద్ధార కార్యము బసవేశ్వరుని వలన సఫలమైనది.

॥ సర్వవర్ణానాం. లింగధారణముచ్యతే ॥
(వీరలింగోపనిషత్తు)

"బ్రాహ్మణాం క్షత్రియా వైశ్యా
శూద్రాయే చాంత్యజాతయః।
లింగాధారణమాత్రేణ
శివావివనసంశయః॥ (వీరాగమము)

లింగాధారణము ఏ జాతికి కులమునకుగాని స్వంతముగాక అదితత్వమునుబట్టి సర్వులకు మోక్షము నొసంగెడి శ్రేష్టమగు మార్గమను నీ వాక్యము చాలమంది శివశరణులను ఉద్ధారము గావించినది. అయితే కొందరు ఇది తత్వమునకు మూలకారణమైన మూర్గమనునది మరచి కీడుమేలెంచక రక్తసంబంధమును ప్రారంభముచేసి దీనిని దురుపయోగము చేసికొనిరి.

కొందరు శరణులు చేసిన యీ వర్ణసాంకర్యము ప్రేమ వివాహమో అథవానిజ వివాహముగనో పరిణమించిన కారణమున వారు ఆ కాలమున అనివార్యమైనట్టి రాజదండనకు గురికావలసి వచ్చినది. బసవేశ్వరుని ప్రభావమును సహింపని కొందరు బిజ్జలునియొద్ద ఉద్యోగ మందుండిన ఉద్యోగులు కొందరు పర మతీయులు యీ దారినే కాచియుం డిరి. శరణులుచేయు కార్యములన్నిటికి బసవేశ్వరుడే ప్రేరేపకుడని బిజ్జ లునకు తలచెడిపోవునట్లు బోధించిరి. అప్పుడు "వినాశకాలే విపరీతబుద్ధి" అన్నట్లు అప్పుడే అట్టి శరణులను బిజ్జలుడు శిక్షించి వారి కన్నులను తీయించెను. దీని పరిణామముగా శరణులు రెచ్చిపోయిరి. బసవేశ్వరుని శాంతిబోధయు ఉపయోగపడలేదు. దీనివలన మనస్సు నొచ్చుకొన్న బసవేశ్వరుడు కల్యాణ పట్టణమునుండి కప్పడి సంగమమునకు పోయెను.

ఈ సమయమునందు కప్పడి సంగమక్షేత్రమందు సద్గురువు లైన జాతవేది మునీశ్వరుడుండినట్లు కానరాలేదు. కల్యాణ పట్టణము నుండి వచ్చిన బసవేశ్వరుడు అప్పుడు సంగమనాథునిముందు నిలిచి భక్తి యుక్తముగా ప్రార్థన గావించి శివైక్యమయ్యెనని బావించవలసియున్నది. కల్యాణ పట్టణమందు క్రాంతియై శరణులసేవ నిలిచిపోయినది. వీర శైవమత ప్రచార కార్యమును నిలిచిపోయినది.

తెలుగు బసవపురాణమునందు జగదేవుడనువాడు బిజ్జలుని చంపెనని వ్రాయబడియున్నది. హరిహరకవియు, "శివద్రోహియైన బిజ్జలుడు చంపబడెను" యని చెప్పియున్నాడు. శింగిరాజ పురాణమందు కల్యాణమున క్రాంతి జరిగెనను విచారము బిజ్జలుని వధయు వ్రాయ బడలేదు. దీనిని కొంచము విచారించవలసి యున్నది.

బసవేశ్వరుని గూర్చి వ్రాసిన పురాతన కావ్యములందు భిన్నాభిప్రాయములుండుట వలనను వారికాలమందు పర మతీయులు

ఉద్దేశపూర్వకముగా అపప్రచారము చేయుచుండుటవలన, బిజ్జలుని వధకు నిజమైన కారణము కనిపెట్టుట కిప్పటికి కష్టమగుచున్నది. కల్యాణ పట్టణమందలి క్రాంతికి యొక అంత్యజుడు బ్రాహ్మణ కన్యను మోహించినదే కారణమైయుండినచో అది బసవేశ్వరుని బోధాఫలమేయనియు ఈ కార్యమునకు బసవేశ్వరుని ఆమోదమే కారణమనియు తలంచుట మూర్ఖతనము. ఈ విషయమున పురాణములందు ఏకాభిప్రాయము లేదు. అయితే యీ మిశ్ర సంబంధమునకు స్త్రీ పురుషుల కామాంధత, గుడ్డిప్రేమ మాత్రమే కారణమని చెప్పవచ్చును. ఇంతటి వర్ణ సాంకర్యము దుష్టపద్ధతియని వెనుకటి తత్వ జ్ఞానులందరు చెప్పియున్నారు. భగవద్గీతయందు "సంకరోనరకాయైవా" వర్ణసంకరము నరకమునకు హేతువని స్పష్టగా చెప్పబడియున్నది. కల్యాణ పట్టణ క్రాంతికి ఈ వర్ణసాంకర్యమే నాంది యయ్యెనని తెలుసుకొన్నాను. బిజ్జలుని వధకు మాత్రమిదియె ప్రధాన కారణముకాదు. వేరు కారణమున్నదని గూడా ఇప్పుడు పరిశోధించవలసియున్నది.

బిజ్జలుని సింహాసనమున కాశించికాచుకొని యుండిన ఆతని తమ్ముడైన కర్ణదేవునికి అతని కనుకూలుడైన కసపయ్యకు సమయము మిగుల అనుకూలమైనదయ్యెను. కర్ణదేవుడు అంతర్యమున సింహాసనారోహణకై ప్రయత్నింపుచునె యుండెను. శరణులకైన అవమానము వలన శివభక్తులందరు బిజ్జలుని తెగడుచునె యుండిరి వాతావరణము క్షణ క్షణమునకు తీక్ష్ణమగుచునే యుండెను.

బిజ్జలుని వధకు ఇది సరియైన సమయమని కసపయ్య కర్ణదేవుడు మొదలగు వారికి తోచెను. "బిజ్జలుడు శరణద్రోహము చేసినది నిజము అందువలన శరణులె బిజ్జలుని వధించరని సులభముగా వారి పైన అపవాదమును త్రోసివేయవచ్చునని నిర్ధారణచేసికొని తాము నిరప

రాధులవలె కన్పట్టుచు బిజ్జలుని సేవకుడైన జగదేవయ్యచేత బిజ్జలుని చంపించడమేగాక తాము యీ అపవాదము నుండి తప్పించుకొనుటకు జగదేవుని చన్నబసవేశ్వరుని ఇంటికిపంపి శరణుల ఆజ్ఞమేరకు బిజ్జలుని చంపితినియని బహిరంగముగా అరచి చెప్పించిరి. క్షణకాలములో వూరంతయు యీ వార్త ప్రాకిపోయెను. శరణులు అపరాధులు వారిని పట్టుడు కొట్టుడను కోలాహలము చెలరేగెను.

ఈ వార్తా తత్వమే మూర్తియనుచున్న చన్నబసవేశ్వరునికి ఆశ్చర్యమైనది. దీనికేమి ఉపాయమని ఆలోచించుటకు గూడ చన్న బసవేశ్వరునికి చిక్కలేదు. ఈ కుతంత్రం మెవ్వరిదని తెలియని బిజ్జ లుని సుతుడైన సోవిదేవుడు సైనిక బలముతో చన్నబసవేశ్వరుని పట్టుకొనుటకు ప్రయత్నించెను. నిరపరాధియైనను చన్నబసవేశ్వరుడును ఆయన వెనుకనున్న శరణులు నిరాపాయముగా కల్యాణ పట్టణమునుండి పారిపోవలసివచ్చినది. శరణులు పారిపోవునదిచూచి సోవిదేవుడు వారె అపరాధులని యెంచి వారిపై యుద్ధమునకు ప్రారంభించెను. రెండువైపుల అనేకులు మడసిరి.

ఇట్లు నిరాటంకముగా నడచిన బిజ్జలుని వధవలన సంతుష్టు డైన కనపయ్య కర్ణదేవుని వెంటనె బిజ్జలుని సింహాసనముపై కెక్కిం చెను. ఈ వార్త యుద్ధము చేయుచున్న సోవిదేవునికి తెలిసెను. అతనికి తలపై పిడుగు పడినట్లయ్యెను. చన్నబసవేశ్వరుడు నిరపరాధి! శరణులు నిరపరాధులు! నా తండ్రి బిజ్జలుని చంపినవారు కర్ణదేవుడు, కనపయ్యలేయని నిర్ధారణచేసి యుద్ధమును నిలిపి వెనుదిరిగి కల్యాణ పట్టణమును తరలిపోయెను.

అంతలో కర్ణదేవుడు రాజై రాజ్యరక్షణకు బలమైన సేన నాయత్త పరచియుండెను. అందువలన తనతండ్రి సింహాసనమును

అధిష్ఠించుటకు సుతుడైన సోవిదేవునికి సాధ్యము కాలేదు.

అప్పుడు సోవిదేవుడు తమ పూర్వపు రాజధానియైన మంగళవాడకువెళ్లి తాను రాజునని ప్రకటించెననునది శాసనశోధనవలన బయటపడిన విషయములు.

ఇట్లు రాజ్యాధికారముపైన దురాశవలన బిజ్జలుని సోదరుడైన కర్ణదేవుడు మరియు అతని సహచరుడైన కసపయ్య వీరిద్దరే బిజ్జలుని వధకు కారణముగాని బసవేశ్వరుడుగాని కారనుట స్పష్టమగుచున్నది. అయితే వీరిపైన వృథా ఆరోపణ మాత్రము గ్రంథములలో నిలిచిపోయినది.

దయయే ధర్మమునకు మూలమనియు, దొంగలను అసత్యవాదులను గూడ సంగమేశ్వర రూపములేయని పూజించెడి బసవేశ్వరుడు ఇంతటి హీనమైన బిజ్జలుని వధను స్వప్నములోగూడ తలంచియుండడను విషయము తేటతెల్లమగుచున్నది.

పై విషయములవలన బసవేశ్వరుడు నిగపరాధియనుట తెలిసినది. దానికిగానె పెద్దలు "ప్రత్యక్షముగా చూచినను ప్రామాణికముగా చూడుము" యని చెప్పియున్నట్టి గాథను జ్ఞప్తియందుంచుకొని పురాణ వాదములను దూరముగా ఆలోచించియె యొప్పుకొనవలయుననునది జ్ఞాపకమందుంచుకొనవలయును.

ఈ విషయములను సాధ్యమైనంతవరకు సింగిరాజకవియు శోధించియుండును. అందుకుగానె అతడు తన కావ్యమునందు బిజ్జలుని వధ ప్రసంగమును, దానికి సంబంధించిన పూర్వపు పురాణములలోని విషయములను చేర్చలేదనుట ఈ కాలపు సంశోధకుల మనసును యొప్పించదగును.

బసవేశ్వరుడు జన్మించిన బాగేవాడియందు ఆయన జన్మమునకు కారణమైయున్న నందీశ్వరుని దేవాలయమున్నది. అపారమైనట్టి మహిమ జరుగుచున్నది. అక్కడ కడువైభవముగా ఉత్సవము జరుగును. ఇట్టులే కల్యాణ పట్టణమందు బసవ మందిరమున్నది. ప్రతి సంవత్సరము భక్తులుచేరి భక్తితో ఉత్సవము చేసెదరు. బసవేశ్వరుడు శివైక్యమైన కప్పడి సంగమ క్షేత్రమందును వైభవముగా ఉత్సవము జరుగును. అచ్చట బసవేశ్వరుని గురువులైన జాతవేది మునీశ్వరుల సమాధిగూడ యున్నది.

ఇట్టి మహామహిమాన్వితుడైన బసవేశ్వరుని మహత్య పూర్ణితమైన గాధను పాఠకులు సాకల్యముగా పఠయించి బసవేశ్వరులవారి మహిమాతిశయములను ఆకళింపుచేసికొని వారరిగిన ధర్మపథమందు తామునుపయునించి నిరంతర భక్తి ప్రబోధితులై చరించి తరింతురుగాక.

—: జై బసవ :—



బసవేశ్వరుని ఉపదేశములు

భక్తాగ్రగణ్యుడు, ధర్మాత్ముడు, నిర్మలాంతఃకరణుడు అయిన బసవేశ్వరుని దివ్యవచనములు ప్రపంచమందలి సర్వమానవులకు అంధకారములో దీపమువలె మార్గదర్శకమైనది. అందువలన యీ క్రింద కొన్ని వారివచనములలోని సారాంశములు ఉదహరింపబడినవి.

అజ్ఞానులట్లుందురని తెలిపెడి అభిప్రాయమున్నను అట్లు చెప్పినచో ఇతరులు నొచ్చుకొందురని తననే అజ్ఞానిగా భావించుకొని ఇతరుల కన్వయముగురీతి వచించియున్నాడు.

౧ ఈ దినమునకెట్ల రేపటికెట్లని యీ కడుపును నిండించుకొనుటకే నా ప్రయత్నము సరిపోవుచున్నదేకాని, పూర్వము నానా యోనులంబడి వచ్చితినని హేయపడలేదు. ముందుకుముక్తి కావలయునను కోరికలేదు. ఎందెందును సదాశివుని విడువకుండా సదా ధ్యానము చేయనీయక చంపుచున్న దీమాయ కూడలసంగమదేవా!

౨ నా నడత యొకవిధము నా నుడువులొక విధము నా యంతరంగమునందే మాత్రము శుద్ధిలేదు చూడయ్యా! నుడువులకు తగిన నడువడి యున్నచో కూడలసంగయ్య నాయందుండునయ్యా!

౩ సుందరమైన పల్లకి యందు కూర్చొండబెట్టినను కుక్క తన నీచ స్వభావమును విడువక చెడు పదార్థములనే ఎట్లు ఆశించునో ఆ విధముగనే నా మనస్సు దుర్విషయములపై ప్రాకుచున్నది. దేవా! నీ ధ్యానమును చేయనీయక అడ్డగించుచున్నది. కూడల సంగమదేవా! నీ చరణములను ధ్యానించునట్లు చేయుట నీ ధర్మము.

౪ నీవు పుట్టించునప్పుడు పుట్టితిని. నావశమేమయ్యా! నీవెక్కడ నిలిపితివో అక్కడనే నిలిచితిని నావశమేమయ్యా! నీవు చంపినప్పుడు నేను చచ్చుటతప్ప నావశమేమయ్యా! అక్కటక్కటా నన్ను నీ వానిగా భావించు కూడలసంగమదేవా!

౫ కుండలుచేయుటకు మన్నే ఆధారము. ఆభరణములు చేయుటకు బంగారము ఆధారము. శివుని మార్గమును తెలియుటకు గురుకృపయే ఆదారము. కూడలసంగమదేవుని తెలియుటకు శరణుల సహవాసమే ఆధారము.

౬ నా మనస్సునందు వే రొ క దా ని ని భావించనయ్యా! ఓంనమః శివాయ ఓంనమః శివాయ యని పలుకుదును. నాకిదే మంత్రము, నాకిదే తంత్రము. నాకిదే జపము. కూడలసంగమదేవా!

౭ పతిమీద విశ్వాసములేని భార్య, శివలింగముమీద నిష్ట లేని భక్తుడు యుండిననేమి లేకుండిననేమి కూడలసంగమదేవా!

౮ సజ్జనసాంగత్యము చేయవలయును. దుర్జన సహవాసము చేయకూడదయ్యా కూడలసంగమదేవా! ఏ పామైనను విష మొక్కటె. అటువంటివారి సహవాసమువద్దయ్యా అంతరంగశుద్ధిలేని వారి సహవాసము కాలకూటవిషమయ్యా కూడలసంగమదేవా!

౯ (తమలో దుర్గుణము లెన్నియోయుండగా ఇతరుల దుర్గుణములను దిద్దుటకు ప్రయత్నించెడు వారినీక్రింది వి ధ ము గా ఖండించియున్నాడు.)

ఇతరుల తప్పులను తిద్దుటకు మీరెందుకు ప్రయత్నించెదరు? మీమీదేహములను స్వాదినములో యుంచుకొనుడు. మీ మనస్సును స్వాదీనము పరచుకొనుడు. ప్రక్కఇంటివారి దుఃఖమునుచూచి ఏడ్చెడువారిని కూడలసంగమదేవుడు మెచ్చడు.

౧౦ (జనులు తమఇల్లు భద్రముగా యున్నది. తామున్నూ భద్రముగా యున్నాము. మాకేమి భయము. యని నిశ్చింతులై దేవుని మరచిపోవుచున్న వారినిచూచి బసవేశ్వరుడీ విధముగా నుడివి యున్నాడు.)

పంజరము భద్రముగా వున్నదని భయములేక అరచు చున్న ఓ చిలుకా! నీకెప్పుడును చావురాదని భావింతువా? మాయ మార్జాలము (మృత్యువు) వచ్చి చంపునప్పుడు నిన్ను పంజరము రక్షించునా? కూడలసంగమదేవుడు తప్ప.

౧౧ (పెద్దల వచనములు కర్ణకఠోరముగానున్నను ఆ విధముగా నడచుకొన్నవారు సుఖము ననుభవింతురను విషయము నీరీతిగ చెప్పుచున్నాడు.)

పెద్దల వచనము కఠినముగా వుండును చూడయ్యా. సదా శివలింగమును నమ్మవలయును. నమ్మకములోనె నీ విజయము చూడయ్యా. అధరమునకు ఉదరమునకు కూడలసంగమదేవుని శరణుల వచనములు ఓషధమువలె సౌఖ్యమిచ్చును.

౧౨ ఆడుతూపాడుతు లింగమును భక్తితో పూజించవచ్చును. అది యాచించదు మాట్లాడదు. అందుకని నైవేద్యము చేయవచ్చును. బలవంతపరచి యాచించెడు జంగము వచ్చిన అతనికి పెట్టుటకు మనస్సురాదు. కూడలసంగమదేవా!

౧౩ (లింగార్చనకంటె జంగమార్చన శ్రేష్టమని ఈక్రింది విధముగా నుడివి యున్నాడు.)

నీరుపోసిన నానదు. పోయకుండిన వాడిపోదు. ఇదియె లింగార్చన. జంగములకు పోసిన లింగము తృప్తిపొందును. కూడల సంగమదేవా!

౧౪ దేవుడు సర్వభూతాత్ముడని చెప్పెడు వట్టిమాటల వలన ఏ ఫలములేదు. గురులింగ జంగములకు తను, మన, ధనము సమర్పణచేసి నంతటనె సర్వ భూతాత్ముడైన దేవుడు తృప్తిజెందును.

౧౫ గురులింగ జంగములకు నేను సేవకుడనని భావించి నడచుకొనకుండా చెప్పెడి మాటలు, పాడెడిపాటలు, చదివెడు చదువు వ్యర్థము.

౧౬ ఎవరేకాని తన ఇంటికివచ్చిన వారి యోగక్షేమములను విచారించవలయును.

౧౭ ధనమదమువలన గర్విష్టుడై ఉత్తములైన వారితోడ సరళముగా మాట్లాడక గంభీరముగా నుండుట మంచిదికాదు.

౧౮ మనుష్యుడు వినయశీలుడై యుండవలయును. మృదువుగా మాట్లాడుట నేర్చుకొనవలయును. గుణవంతుల నెవరెని గాంచినను శరణనవలయును,

౧౯ మానవుడు తనను కాపాడువాడు దేవుడొకడేయని నమ్మి అతనిని మరచిపోక శరణాగతి పొందవలయును.

౨౦ ప్రపంచమునందు అనేకులు తాము మంచి కార్యములను చేయరు. చేయువారిని చూచి సహించరు. ఇట్టివారిని దేవుడు శిక్షించును.

౨౧ సజ్జనులనుచూచి సంతోషపడవలయును. గురుపాదమునుబట్టి పావనుడు కావలెను. ఆయనయొక్క పాదోదకముల సేవించి భవబంధమునుండి దూరము కావలయును.

౨౨ శివాగమ సిద్ధాంతరీతిగ వీరశైవుడు జంగములను సమభావనతో పూజించవలయును.

౨౩ శరణుల రూపలావణ్యములను, గుణములను, ఆచరణను హేళన చేయకూడదు.

౨౪ రుద్రాక్ష మహిమను తెలిసికొని వానిని ధరించువాడు శివస్వరూపుడగును.

౨౫ జ్ఞానప్రాప్తియైన తరువాత క్రియ (ఆచారము) కావలసియుండును.

౨౬ అహంకారాభిమానములు అనావశ్యకమని వాటిని విడిచి పరమాత్ముని రక్షణను నమ్మవలయును.

౨౭ వీరశైవుడు లింగార్చన చేయునప్పుడు లింగమందు ఆహ్వాన విసర్జన చేయరాదు.

౨౮ మనుష్యుని ఉద్ధారమునకు గురుకృపయే మూలము. అతనివలననే మోక్షమునకు కారణమైన శివలింగము దొరకును. అందువలన ఎల్లప్పుడు గురువును సేవించుచుండవలయును.

౨౯ శివశరణులందరు లింగోద్భవులు.

ఇట్లు తమ సద్గుణసదాచారముల వలన హర, గురు, చర, భక్తిని భద్రపరచి తన సదుపదేశములవలన లోకమును పావనముచేసి శాశ్వతమైన సత్కీర్తివలన అప్పటినుంచి ఇప్పటివరకు ప్రకాశించుచున్న లోకారాధ్య బసవేశ్వరునికి సర్వదా జయమును కోరుదముగాక.

కం॥ జయ! జయ! జయ; పతితోద్ధారక
జయ! జయ! ధర్మాత్మనిర్మలాంతఃకరణా
జయ! జయ! జయ! బసవరాజ జయరవితేజా!

బసవేశ్వరుని దివ్యచారిత్రమంతను సంపూర్ణముగా భక్తిప్రపత్తులతో చదివిన పాఠక లోకమునకు పరమేశ్వరుడును, మహాపురుషుడైన బసవేశ్వరుడును సదా ఆశీర్వదించి సకల సంపత్తులను, సద్భక్తిని యొసంగి రక్షించెదరుగాక.

అమ్మకమునకు సిద్ధముగానున్న

—* ఆంధ్ర కన్నడ గ్రంధములు *—

1.	శ్రీశైల జగద్గురువులవారి జీవితచరిత్ర	(కన్నడము)	3–00
	చిన్న సైజు	,,	0–50
2.	మరుళ సిద్దాంత	,,	3–00
3.	శ్రీశైల మల్లికార్జున సుప్రభాతం	,,	0–75
4.	,,	(తెలుగు)	0–25
5.	వీరశైవము	(కన్నడము)	0–50
6.	,,	(తెలుగు)	0–50
7.	భక్తికుసుమాంజలి (పద్యగ్రంధము)	,,	1–00
8.	శ్రీశైలక్షేత్ర నిర్ణయము	(తెలుగు)	0–50
9.	వాగీశ కావ్యమాల	(కన్నడము)	0–50
10.	వీరశైవాచారము	,,	0–25
11.	లోకారాధ్య బసవణ్ణ	,,	1–00
12.	,, బసవేశ్వరుడు	(తెలుగు)	1–00
13.	వీరశైవ సిద్ధాంతచంద్రిక	,,	2–00
14.	సిద్దాంత శిఖామణి (మూలము)	(తెలుగు లిపి)	0–50
15.	సిద్ధాంత శిఖామణి (విద్యార్థ ప్రకాశిక)	(కన్నడము)	0–50

పైని కనబరచిన గ్రంధములు కావలసినవారు
ఈ క్రింది అడ్రసులలో దేనికైనవ్రాసి తెప్పించుకొనవచ్చును.

1. శ్రీశైల పండితారాధ్య పీఠము, శ్రీశైలం పోష్టు, (కర్నూలుజిల్లా)
2. శ్రీశైల సూర్యసింహాసన మఠం, గుంతకల్లు పోష్టు, (అనంతపురం జిల్లా.)

సూచనః— 48 వ పేజీలో పద్యము తప్పుగ ముద్రితమైనది, పాఠకులు ఈ క్రింది విదముగా చదువుకోవలయును.

కం॥ జయ! జయ! పతితోద్ధారక
జయ! జయ! ధర్మాత్మ నిర్మలాంతః కరణా
జయ! జయ! శరణారాధక
జయ! జయ! జయ! బసవరాజ జయ రవితేజా!



ముద్రితము:
యస్. జె. పి. హయ్యర్ సెకెండరీ స్కూల్ ప్రెస్,
గుంతకల్.